ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★

Telephone: 74343

ఖైదీలలో జ్ఞాన తృష్ణ

జైపూర్, మే 7— రాజస్థాన్‌లో వివిధ పరీక్షలకు హాజరైన ఖైదీలలో దాదాపు 80 శాతం మంది కృతార్థులైనట్టు అధికార ప్రకటనలో వెల్లడైంది. మొత్తం 742 మంది ఖైదీలు పరీక్షలకు కూర్చొనగా 524 మంది ఉత్తీర్ణులైనారు. జైపూర్ జైలులో నుంచి ఒక ఖైదీ తన మ్యాట్రిక్ డిగ్రీ పొందాడు. అతను ఇప్పుడు ఎల్. ఎల్. బి. పరీక్షకు తర్ఫీదు పొందుతున్నాడు. సత్ప్రవర్తనులైన ఖైదీలకు మరొక అదనపుయాంత్ర శిబిరాన్ని ప్రారంభించాలని రాజస్థాన్ ప్రభుత్వం సంకల్పించింది. ఇటీవలి వరదలు వ్యవసాయ క్షేత్రాలలో ఎర్పాటు చేయడంవల్ల ఉత్పత్తిని పెంచడానికి తోడ్పడుతున్నాయి.

ఆంధ్రజ్యోతి

ఎడిటర : నార్ల వెంకటేశ్వరరావు

123354

చిట్టి చిట్టి బిస్కట్లు చిట్టి పాపలకు ముచ్చట్లు
కారవెల్లి సాల్టు బిస్కట్లు కరకరలాడే బిస్కట్లు
ampro
ఆంప్రో వారి చిట్టిచిట్టి
నూతన సృష్టిలోనే యున్నది
బాలలకు మంచి పుష్టి
AMPRO FOOD PRODUCTS, Hyderabad-39.

సంపుటి 12 :: సంచిక 305 | విజయవాడ, మే 8, 1972 సోమవారం | 6 పేజీలు 18 పైసలు Inclusive Excise Duty

పంచాయతీరాజ్య వ్యవస్థలో ప్రధాన సంస్కరణలు

ఏ క్షణంలోనైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేయవచ్చునట

ఆర్డినెన్స్ పెట్టడమో, బిల్లు తేవడమో నిర్ణయానికి ముఖ్యమంత్రికి అధికారం అప్పగింత

ప్రస్తుత ఎన్నికల పద్ధతిలో మార్పుకు సమగ్రశాసనం చేయడానికి యోచిస్తున్నట్టు శ్రీ హయగ్రీవాచారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 7—

పంచాయతీ రాజ్య వ్యవస్థలో సంస్కరణలను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏ క్షణంలోనైనా తీవ్ర చర్యలను గురించి ప్రకటించవచ్చునని తెలుస్తున్నది. పంచాయతీ రాజ్య వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని నేడు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది

పంచాయతీరాజ్ సంస్థలో అన్ని స్థాయిలలోను ప్రస్తుతం వున్న ఎన్నికల పద్ధతిని మార్పుచేయడానికి సమగ్రమైన శాసనం చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో కలదని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ హయగ్రీవాచారి చెల్లడించారు

ఈ దర్యాప్తు ఎక్కువలో వుండాలి, ఆర్డినెన్సుగానా లేదా బిల్లుగానా అనేది ముఖ్యమంత్రి నిర్ణయానికి రాష్ట్ర మంత్రివర్గం విడిచిపెట్టింది

నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి ముందు పంచాయతీ రాజ్యశాఖ ఉద్యోగులకు, న్యాయశాఖ అధికారుల మధ్య సుదీర్ఘ సంప్రతింపులు జరిగాయని, సంస్కరణల ప్రవేశపెట్టడం గురించి ముసాయిదా పత్రాన్ని రూపొందించారని తెలుస్తున్నది.

ఈ పత్రం ఆధారంగా ఆర్డినెన్సును జారీ చేయడం లేదా బిల్లును తీసుకురావడం గురించి ముఖ్యమంత్రి నిర్ణయిస్తాడు.

శాసనసభలో కొత్త వారిని తీసుకొచ్చినట్టుగా, పంచాయతీ రాజ్య సంస్థలలో కూడా మూడవ శక్తులను తీసుకురావాలని అధికార పార్టీ యోచిస్తున్నది. బలహీన వర్గాలకు ఈ సంస్థలలో హెచ్చుగా ప్రాతినిధ్యం ఇచ్చేందుకు ఈ సంస్కరణలను ఉద్దేశించారు.

ప్రస్తుతంవున్న పంచాయతీరాజ్య సంస్థల కాలపరిమితి ఇంకా మూడు సంవత్సరాల వుంది.

ఎట్టి సంస్కరణలనైనా తీసుకురావడానికి ఈ సంస్థలను రద్దుచేయవలసి వుంటుందని తెలుస్తున్నది.

ఈ విషయాలను ప్రభుత్వం ఇంతకు పూర్వమే పరిశీలించింది. తుది నిర్ణయం గైకొనే అధికారం ముఖ్యమంత్రికి విడిచిపెట్టారు.

కడచిన వారంలో భూముల బదిలీ నిరోధానికి గైకొన్న నిర్ణయాలు పంచాయతీరాజ్య సంస్థల విషయంలో కూడా త్వరలోనే నిర్ణయాలు ప్రకటిస్తారు.

రాజ్యాంగంలో నిర్దేశించిన సూత్రాల ప్రాతిపదికపై పంచాయతీరాజ్య వ్యవస్థను ఎర్పాటుచేశారు. ప్రజల అభిష్టానికి అనుగుణంగా ఈ వ్యవస్థను సంస్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని అంటున్నారు.

శ్రీ హయగ్రీవాచారి ప్రకటన

పంచాయతీరాజ్ సంస్థలు ప్రజలకు మరింత సమర్థంగా సేవ చేయడానికి వీలుగా అన్ని స్థాయిలలోను ప్రస్తుతం వున్న ఎన్నికల పద్ధతిని మార్చడానికి సమగ్రమైన శాసనం చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో కలదని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి శ్రీ హయగ్రీవాచారి చెప్పారు.

హైదరాబాద్ జిలా వికారాబాద్ సమితిలోని అమ్రాదికలాన్ గ్రామంలో "పంచాయతీ పని" పేరిన ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు అధికార రాజకీయాలకు అతీతంగా వుండాలని అన్నారు. సర్పంచులు, సమితి, జిల్లా పరిషత్తుల అధ్యక్షుల ఎన్నికలలో వ్యక్తిగత విలువలు పరిగణనలో ఎన్నికల పద్ధతిని మార్చాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు ఆయన చెప్పారు.

అభివృద్ధి కార్యక్రమాలలో తాము కూడా పాల్గొంటున్నామని ప్రజలు భావించేటట్టు చేయడమే పంచాయతీ రాజ్య మంత్రి ఆయన పేర్కొన్నారు.

గ్రామాలలో ఎద్దైన అభివృద్ధి జరిగినదంటే దానికి కారణం పంచాయతీరాజ్ సంస్థలేనని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, మే 6— పాకిస్తాన్ కేంద్ర మంత్రివర్గ సభ్యులుగా నిన్న నల్గురు ప్రమాణస్వీకారం చేసినట్టు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

భూకమతాల పరిమితి తగ్గింపుపై త్వరలోనే సమగ్ర శాసనం

బదిలీల నిషేధాన్ని ప్రజలు బలపరుస్తున్నట్టు ముఖ్యమంత్రి పి.వి. నరసింహారావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 7—

మాగాణి భూమి పదినుంచి 18 ఎకరాలవరకు, మెట్ట 25 నుంచి 50 ఎకరాలవరకు కుటుంబ కమతంగా నిర్ణయిస్తామని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు ప్రకటించారు. కేంద్ర భూ సంస్కరణ సంఘం సిఫారసుల మేరకు భూ కమతాలను తగ్గిస్తారు.

నేటి ఉదయం మంత్రివర్గ సమావేశం తరువాత ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పత్రికలవారితో మాట్లాడుతూ భూకమతాల తగ్గింపు శాసనాన్ని త్వరలో ప్రకటించడమని అన్నారు.

వచ్చే 15 రోజులలోపు ఈ బిల్లును ప్రకటిస్తారు.

కొంత పరిమితికి మించిన భూములు బదిలీ కలిగించే ఆర్డినెన్సు జారీ చేయడం నిజంగా విస్మయకరమైన చర్య అని శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

కడచిన ఒకటవ తేదీ తరువాత జరిగిన అన్ని రిజిస్ట్రేషన్లను దాదాపు నిలుపుదల చేశామని అన్నారు.

ఏదైనా రిజిస్ట్రేషన్ జరిగివుంటే అటి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అన్ని వివరాలను రిజిస్ట్రార్ తెలియ జేయవలసి వుంటుంది.

ఆర్డినెన్సు జారీచేయడానికి పూర్వం జరిగిన బదిలీలను గురించి పీలింగ్ కేసులో విధానాన్ని ప్రకటించడమని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి వచ్చే వదవ తేదీ రాత్రికి ఢిల్లీ వెళతారు. వచ్చే 11. 12 తేదీలలో భూకమతాలను గురించి ఢిల్లీలో ముఖ్యమంత్రులు చర్చిస్తారు.

స్థూలంగా వున్న పరిస్థితి దృష్ట్యానుంచి కాంగ్రెసు అధిష్ఠానవర్గం సంతోషించిన భూకమతాలను నిర్ణయించడమని ముఖ్యమంత్రి అన్నారు.

భూముల బదిలీల ఆర్డినెన్సులను ప్రజలలో అపూర్వస్థాయిలో మద్దతు వున్నదని అన్నారు. ప్రజాభిప్రాయం నిజంగా ప్రోత్సాహకరంగా వుందని అన్నారు.

భూ సంస్కరణలను శాస్త్రం చేయడం లేదా అమలు సాధ్యంకాదని అన్నారు.

ఇంకా సంపేజీ గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి 20 లక్షల ఎకరాలను పంచడం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

భూమిహక్కులకు సంబంధించిన రికార్డులను పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. అయితే ఇందుకోసం భూసంస్కరణలు ఆగివని అన్నారు.

"పారంలాబీ" సమీకరణ గురించి ప్రస్తావించగా అది భూస్వాముల లాబీ అని తమదే "పారంలాబీ" అని పారంలాబీకి భూసంస్కరణలవల్ల ఆసక్తివుందని ముఖ్యమంత్రి అన్నారు.

దేశంలో భూసంస్కరణలు

పెక్కు రాష్ట్రాలలో అమలుజరగలేదట

న్యూఢిల్లీ, మే 7— కేంద్ర భూసంస్కరణ సంఘం పది నెలల క్రితం దేశంలోని భూకమతాలను పరిహరించడానికి ప్రాతిపదిక తీసుకురావడానికి నిర్ణయం గైకొన్నప్పటికి కాంగ్రెసు ప్రభుత్వాలున్న రాష్ట్రాలతోపాటు మెజారిటీ రాష్ట్రాలు ఈ సిఫారసులను అమలుజరపలేదు.

రెండు సంవత్సరాలు పండించడానికి వీలుగా నీటి వసతులున్న ఎది, 18 స్టాండర్డు ఎకరాలకు అయిదుగురు సభ్యులు గల కుటుంబ కమతం కేంద్ర భూ సంస్కరణల సంఘం 1971 ఆగస్టు మూడవ తేదీన నిర్ణయించింది.

అయితే కేంద్ర సంఘం సిఫారసుల మేరకు కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు మాత్రమే అమలు జరుపుతూ చట్టాలను తీసుకు వచ్చాయి

భూకమతాల పరిమితిని తగ్గిస్తూ, చట్టాలను ఎలా అమలు జరపాలి అనే విషయం రేపు ఢిల్లీలో జరిగే భూ సంస్కరణ సంఘం సమావేశంలో నిర్ణయిస్తారు. భూకమతాలపై తుది నిర్ణయం కూడా రేపు జరుగుతుంది.

ఆంధ్ర ప్రదేశ్

ఆంధ్రప్రదేశ్‌లో 1961 లో భూ కమతాల బిల్లును ఆమోదించారు. నీటి పారుదల గల 27 స్టాండర్డు ఎకరాలు, 324 ఎకరాల మెట్టభూమిని గరిష్ఠ పరిమితిగా నిర్ణయించారు. ప్రభుత్వ పనులనుంచి నీటివిహీంచే భూములకు 27 నుంచి 54 ఎకరాలవరకు పరిమితి విధించారు. మెట్ట భూమికి 162 నుంచి 24 ఎకరాలవరకు నిర్ణయించారు.

తోటలను, ఇతర క్షేత్రాలను మినహాయించారు

25,000 ఎకరాలు మిగులు భూమిగా నిర్ణయించారు, దాని లో 4 100 ఎకరాలను మాత్రమే స్వాధీనపరచుకొన్నారు.

పంతుడాను స్వాధీనపరిచిన భూములకు మినహాయింపు వుంది.

ఆంధ్రప్రదేశ్ లో 1956 లో కౌలుదారి బిల్లును తీసుకొచ్చారు. కౌలును తగ్గిస్తూ 1970 లో సవరణ చేశారు.

ఉత్తర వియత్నాంలో మరిన్ని రష్యన్ మిగ్‌ల కూల్చివేత

వైగాన్, మే 7— ఉత్తర వియత్నాంలో నిన్న అమెరికా నౌకాదళానికి చెందిన జెట్ రష్యాలో తయారైన మూడు మిగ్ విమానాలను కూల్చివేసినట్లు అమెరికా సైనికవర్గాలవారు నేడు వెల్లడించారు.

ఒకేరోజున ఉత్తర వియత్నాంపై మూడు సోవియట్ మిగ్‌లను అమెరికా విమానాలు కూల్చి వేయడం గత నెలరోజులలోను ఇది రెండవసారి.

కడచిన ఎప్రిల్ 17 వ తేదీన హనోయికు వైదుతి దిశగా మూడు మిగ్-21 విమానాలను అమెరికా జెట్స్ కూల్చివేశాయి, నిన్న అమెరికా కూల్చివేసిన విమానాలలో రెండు సూపరి సోనిక్ మిగ్-21లు ఒకటి మిగ్-17 అని అమెరికా సైనిక వర్గాలవారు తెలియజేశారు.

కౌసనిలో ప్రధాని ఇందిర విశ్రాంతి

కౌసని, ఉత్తరప్రదేశ్, మే 7— ప్రస్తుతం ఇక్కడ విశ్రాంతి తీసికొంటున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విస్మయం కొంచెంసేపు వాహ్యాళి జరిపారు. శ్రీమతి గాంధి 1935 లో ఇక్కడికి సుమారు 38 కిలో మీటర్ల దూరంలోవున్న అల్మోరాలో వున్నప్పుడు ఈ విశ్రాంతి కేంద్రాన్ని సందర్శించారు.

అల్మోరా జైలులోనుంచి జవహర్‌లాల్ నెహ్రూ తన కుమార్తెకు వ్రాసిన లేఖలు "ప్రపంచ చరిత్ర విశేషాలు"గా ప్రఖ్యాతి పొందాయి.

మహాత్మా గాంధి 1930 ప్రాంతంలో నివసించిన "అనాసక్తి" ఆశ్రమాన్ని కూడా శ్రీమతి గాంధి సందర్శించారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశం

జూన్ మూడవ వారం ఆఖరులో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 7— ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు జూన్ మూడవవారం ఆఖరులో ప్రారంభమౌతాయి. ఈసారి సమావేశాలు ఆగస్టు మొదటి వారం వరకు కొనసాగుతాయి.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన బడ్జెటును పరిశీలించి ఆమోదించవలసి వుంటుంది

ఆంధ్రబ్యాంకి ఉద్యోగుల సమ్మె

"చర్చల వైఫల్యానికి సిబ్బందిదే బాధ్యత"

బ్యాంకి చెర్మన్ శ్రీ గోపాలరావు ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 7—

సిబ్బందితో వివాదం పరిష్కారం చేసుకొనడానికి ప్రారంభించిన చర్చలు విఫలంకావడానికి ఉద్యోగుల సంఘానిదే బాధ్యత అని ఆంధ్ర బ్యాంకి చైర్మన్ శ్రీ కె. గోపాలరావు నేడు ఆరోపించారు.

బ్యాంకి పరిస్థితిని వివరించడానికి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ బ్యాంకికి ఈ వివయంలో ప్రజల సానుభూతి హెచ్చుగా కలదని అన్నారు.

అసంతృప్తిగల సిబ్బంది ఆఫీసుల్లో నాలుగు వందల మంది ఉద్యోగులలోనూటికి 15మంది ఇరవై వార్లు గడిచినా పదోన్నతి ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని పనిచేస్తున్నట్లు ప్రకటించారు.

సమ్మె కాలంలో డిపాజిట్స్ పెరుగుదల ప్రజల సానుభూతిని చూపిస్తున్నదని కూడా చైర్మన్ పేర్కొన్నారు.

కేంద్ర మంత్రులపై విమర్శ

బ్యాంకింగ్ అన్యాయంగా జరుగుతున్న సమ్మెనుంచి మేనేజిమెంట్ తనను తాను కాపాడుకొనవీయకుండా చేస్తూ, పక్షపాతవైఖరిని అవలంబించారని కేంద్ర కార్మిక మంత్రి వాడిల్కర్, ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్‌పై ఆరోపించారు.

డిపాజిటర్స్ ప్రయోజనమే తన మనసులో కలదని, న్యాయంకోసం పోరాడుతున్నట్లు ఆయన తెలియజేశారు.

"జీత భత్యాలకు సంబంధించిన సమస్యలపై ఉద్యోగులు పోరాడుతుంటే అర్థం చేసుకొనగలను. అయితే, పెత్తనం కావాలన్న కోర్కెను మన్నించడాలను, ఆఫీసుల తరపున సంప్రతింపులు జరిపే హక్కు కావాలని కోరుతున్నారు. ఆఫీసర్ల సమస్యలు పూర్తిగా భిన్నమైనవి. వారి స్థాయి వేరు" అని స్పష్టంచేశారు.

బ్యాంకింగ్ పరిశ్రమను అత్యవసర సర్వీసుగా ప్రకటించాలని వక్కాణించారు.

తమ ప్రయోజనాలకోసం ప్రజలను బ్యాంకి సిబ్బందిపై ఇబ్బందులు పెట్టగలరాదని, అల్పమైన కారణాలతో ఇప్పటికీ జరుగుతున్న ప్రజల ప్రయోజనాలకు ఉద్యోగులు ఇబ్బంది కల్గించరాదని కూడా ఆంధ్రబ్యాంకి చైర్మన్ శ్రీ గోపాలరావు విమర్శించారు.

అఖిల భారత బ్యాంకి ఉద్యోగుల సంఘం ప్రారంభించిన ప్రస్తుత సమ్మె నేటితో 70 వ రోజులోకి ప్రవేశించిందని అన్నారాయన.

అయినప్పటికి మొత్తం 210 బ్రాంచిలలో 215 బ్రాంచీలు, ఎనిమిది కరెన్సీ బ్రాంచీలు అత్యవసర బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయని తెలియజేశారు.

మిగిలిన నాలు బ్రాంచిలలో త్వరలో ధన సంబంధమైన లావాదేవీలు ప్రారంభం కాగలవని ఆశిస్తున్నట్టు శ్రీ గోపాలరావుచెప్పారు.

ఉద్యోగులతోబాటు ఆఫీసర్లు తరపున కూడా వాదించే అవకాశం ఉద్యోగుల సంఘానికి కల్పించాలని, ఈ కోర్కెను మేనేజిమెంటు అంగీకరించాలని ఉద్యోగుల సంఘం కోరుతున్నదని, అందుకోసమే సమ్మె జరుగుతున్నదని, ఈ సమ్మె జరగడంలో జీతరిత్యాల సమస్యలేదని ఆయన అన్నారు.

నోటీసు ఇవ్వకుండా ఉద్యోగుల సంఘం సమ్మె ప్రారంభించిందని, ఈ విషయం హైదరాబాద్ ప్రాంతీయ లేబర్ కమిషనర్ వద్ద చర్చకు వచ్చినపుడు, ఉద్యోగుల సంఘం పారిశ్రామిక వివాదం అన్నది తీసుకొనిపోనపుడు అవలు వివాదంగా లేబర్ కమిషనరు ఎందుకు స్వీకరించారని ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి

(మిగతా 3 వ పేజీలో)

రాష్ట్ర ప్రభుత్వోద్యోగాల ప్రాంతీయకరణ

ప్రతిపాదనలకు మంత్రివర్గం తుదిరూపం

త్వరలోనే కేంద్రం ఆమోదానికి సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 7—

తెలంగాణావారికి ప్రభుత్వ సర్వీసులలో న్యాయం చేకూర్చడానికి సర్వీసుల ప్రాంతీయకరణ ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం నేడు తుదిరూపం ఇచ్చింది. వీటిని ఢిల్లీకి కేంద్రప్రభుత్వ ఆమోదానికి త్వరలో పంపుతారు.

మంత్రివర్గ సమావేశం తరువాత ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పత్రికలవారితో మాట్లాడుతూ ప్రాంతీయకరణవల్ల ప్రధాని ఇందిరాగాంధి, రాష్ట్ర ప్రభుత్వం కూడ ప్రత్యేక శ్రద్ధతో వున్నాయని అన్నారు.

శ్రీ గోపాలకృష్ణ మరణం

రాష్ట్రపతి శ్రీ గిరి అల్లుడు

మద్రాసు, మే 7—రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరిగారి అల్లుడు శ్రీ వి. గోపాలకృష్ణ నేటి ఉదయం ఇక్కడి జనరల్ ఆసుపత్రిలో మరణించాడు. ఈయన వయస్సు 48 సంవత్సరాలు.

శ్రీ గోపాలకృష్ణ కడచిన కొంచెం రోజులుగా మెదడులో రక్తనాళాలు తెగిపోయే వ్యాధికి ఇక్కడ చికిత్స పొందుతున్నారు. ఈయన పరిస్థితి క్రమంగా క్షీణించి నేటి ఉదయం సుమారు 10 గంటలకు కాలధర్మం చెందాడు.

శ్రీ గోపాలకృష్ణ ఒంగోలులో ఇండియన్ టోబాకో కంపెనీలో లేబర్ ఆఫీసరుగా వుండేవాడు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె వున్నారు.

శ్రీ వి. వి. గిరి మద్రాసు ప్రయాణం

రాష్ట్రపతి శ్రీ గిరి నేటి సాయంత్రానికి ఇక్కడికి రాగలరని రాజభవన్ వర్గాలు తెలియచేశాయి.

తన అల్లుడు ఇక్కడ ఆసుపత్రిలో చేరి, చికిత్స పొందుతుండగా శ్రీ గిరి కొన్ని రోజులు మద్రాసులో వున్నారు. ఆయన మే అయిదవ తేదీన ఇక్కడినుంచి ఢిల్లీ వెళ్ళారు.

"శ్రీ డి. పి. ధార్ ఢాకా వెళ్ళలేదు"

న్యూఢిల్లీ అధికారవర్గాలచే వార్త ఖండన

న్యూఢిల్లీ, మే 7— విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలో విధాన విభాగం సంఘం అధ్యక్షుడు శ్రీ డి. పి. ధార్ తాను ఇటీవల పాకిస్తాన్‌లో జరిపిన చర్చల గురించి బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్‌కు స్వయంగా వివరించడానికి ఢాకా వెళ్ళినట్లు వెలువడిన వార్త నిజంకాదని వేడిక్కడ అధికారవర్గాలు ఖండించాయి.

శ్రీ ధార్ గురువారంనాడు శ్రీనగర్ వెళ్ళారని, ఆయన ఇంకా అక్కడే వున్నారని ఈ వర్గాలు తెలియజేశాయి.

అద్దెకు కావలెను

ఆధునిక సదుపాయములు కల మూడు బెడ్ రూములు కలిగియున్న రెండు ఇండ్లు విజయవాడలో అద్దెకు కావలెను. బాక్స్ నెం. 1138 C/o ఆంధ్రజ్యోతి, విజయవాడ—10 కు తెలియపర్చండి.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 7—

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 104.5 ఫారన్ హైట్ డిగ్రీలు వున్నది.

హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రత 100.4 ఫారన్ హైట్ డిగ్రీలు వున్నది.

పనామా అభిమాని—
పరిచయం

అతనికి భారతీయ వస్తువులంటే ఇష్టం. నిజంగా భారతీయ సువాసన లంటేనే. తారతమ్య విచక్షణతో ఆదేంచి పొగ త్రాగే వ్యక్తి. అతను కమ్మని, మంచి పనామాలో ఆనందంతో పొంగి పోతాడు. అతనికి బాగా తెలుసు—తన పనామా నిపుణులచే శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకులను ఎరి చేయబడి, దాని నాణ్యత జాగరూకతతో గర్వకారణంగా కాపాడబడినదని.

అతన్ని కొంచెం కదిపి చూడండి. జాతీయ భావాన్ని ఒలక పోసి మాట్లాడుతాడు; పనామా మన దేశపు బ్రాండు, మనందరి స్వంతం అని వక్కాణిస్తాడు. జాతి గౌరవాన్ని భంగపరచే విదేశీ యాజమాన్యం గల అంతర్జాతీయ బ్రాండ్ల మోహానికి అతను ఎప్పుడూ బానిస కాజాలడు. తన అభిప్రాయాలలో మెచ్చుకో దగ్గ ధైర్యం గల అతనికి పనామా అంటేనే అభిమానం. దానిని ఎల్లప్పుడూ భారతీయ సిగరెట్టు పరిశ్రమకు తలమానికంగా కొనియాడుతాడు.





గోల్డెన్ టొబాకో కంపెనీ లిమిటెడ్, బొంబాయి-56.

పూర్తిగా భారతీయమైనది—
యాజమాన్యం • అజమాయిషీ
నిర్వహణ • సాంకేతిక నైపుణ్యం

GT (P)-704-Tel

కార్మికులను రెచ్చగొట్టే కేంద్ర మంత్రి విధానం

మోహన్‌కుమారమంగళంపై మన్నార్‌గుడిలో తమిళనాడు మంత్రి శ్రీ నటరాజన్ ఆరోపణ

మన్నార్‌గుడి, మే 7— కేంద్ర ఉక్కుశాఖమంత్రి శ్రీ మోహన్‌కుమార మంగళం, రాష్ట్రంలోని కార్మికులను డి. ఎం. కె. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారని, ఆ విధమైన చర్యలను ఆయన మానుకోవాలని తమిళనాడు కార్మిక మంత్రి శ్రీ ఎన్. వి. నటరాజన్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

ఇక్కడి డి. ఎం. కె పార్టీ సభలో ఆయన ప్రసంగిస్తూ, వారు ఇదే వైఖరిని అవలంబించే పక్షంలో డి. ఎం. కె. ప్రభుత్వం వారికి ఎదుర్కొంటుందని అన్నారు.

అవడి టాంకుల కర్మాగారంలో పమ్మెను త్వరలో పరిష్కరించడానికి తాము ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ప్రయత్నిస్తున్నామని శ్రీ నటరాజన్ తెలియజేశారు.

కార్మికులకు, యాజమాన్యానికి వివాదం తలెత్తిన ప్రతి సందర్భంలోను డి. ఎం. కె ప్రభుత్వం సమస్యలను పరిష్కరించే బస్తుడు కార్మికుల ప్రయోజనాలనే కాపాడుతున్నదని ఆయన అన్నారు.

శ్రీ అన్నాదురై చిత్రపటాన్ని ప్రముఖ ద్రవిడకవి వాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి ఆవిష్కరిస్తూ, డి ఎం. కె. విధానాలకు పరిపోషకులవంటి హిందూమతాధిపతులు, దేవాదాయశాఖను రద్దుచేయాలని కోరారు. దేవాలయాల ఆస్తులను స్వాధీనం చేసికోవాలనికూడా ఆయన కోరారు.

రాష్ట్రపతిపత్రి అన్న డి.ఎం.కె. విధానాన్ని శ్రీ రామస్వామి ప్రస్తావిస్తూ, తమిళనాడుకు పూర్ణ స్వాతంత్ర్యం కావాలన్నారు. తొలి ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ద్రవిడ కజగం వాయకుని ఆహ్వానించారు.

సభలను శ్రీ పి. టి. దండపాణి ప్రారంభించగా, చెంగల్‌పట్టు జిల్లా డి.ఎం.కె కార్యదర్శి శ్రీ టి. ఎస్. మణి అధ్యక్షత వహించారు.

శ్రీ మణి ప్రసంగిస్తూ కేంద్రం తమిళనాడుకు తగినన్ని నిధులను మంజూరు చేయడంలేదనీ, మహారాష్ట్రవంటి రాష్ట్రాలు పూర్తిగా పొందుతున్నదనీ అన్నారు రాష్ట్ర ప్రతిపత్తి గురించి ఆయన నొక్కి చెబుతూ నైవేలి విద్యుచ్ఛక్తి యంత్రాలు పురాతనమైనవనీ, వాటిని మార్చవలసిన అవసరం వుందనీ అందుకు 68 కోట్ల రూపాయలు అర్థమవుతుందనీ అన్నారు.

ఈ పొమ్మును కేంద్రం మంజూరు చేయడంలేదని. ఫలితంగా రాష్ట్రానికి అపారమైనంత నిధి సరఫరాలేదని ఆయన చెప్పారు.

తమిళనాడుపై హిందీ భాషను రుద్దడాన్ని రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ అణ్ణుగం విమర్శిస్తూ, అటువంటి ప్రయత్నం తీవ్ర ప్రతిఘటనకు దారితీస్తుందని హెచ్చరించారు.

తమిళనాడు ప్రయోజనాలకోసం అవసరమైతే డి ఎం కె అధికారంనుంచి వైదొలగి భారీ ఆందోళనను చేపడుతుందని ఆయన అన్నారు.

విద్యాశాఖ మంత్రి శ్రీ వేడుం జెళియన్ ప్రసంగిస్తూ తమిళనాడు ఎంతో అభివృద్ధి చెందిందనీ పరిపాలనా ఆదాయం దేశంలో ఇతర రాష్ట్రాలలో 589 రూపాయలు కాగా, ఇక్కడ 616 రూపాయలకు పెరిగిందనీ వివరించారు

రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయన్న నాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజ్ ఆరోపణలను ఆయన ప్రస్తావిస్తూ, అధిక భారత నేరాల సంఖ్య లెక్కలను బట్టి తమిళనాడులో నేరాలు చాలా కొద్ది సంఖ్యలోనే పెరిగాయని తేలిందన్నారు.

ఆ సందర్భంగా తమిళనాడు రాష్ట్రంలో పారిశ్రామిక భద్రత గల రాష్ట్రంగా దేశంలోనే ప్రథమ స్థానం అయిన ప్రస్తావించారు.

వెనుకబడిన తరగతుల ప్రజల సమస్యలు

దేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత దేశ జనాభాలో ఎక్కువగా వున్న వెనుకబడిన తరగతుల ప్రజల ఆర్థిక, సాంఘిక, విద్యా, వైద్య స్థితిగతులను పరిశీలించి వారి అభివృద్ధికి తగిన మార్గాలను చేయవలసిన కాకా కాలేల్కర్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంఘాన్ని నియమించినది.

సమగ్ర విచారణానంతరం వారు సమర్పించిన నివేదికలో వెనుకబడిన తరగతుల ప్రజల సమస్యలు పరిష్కారం కాకపోయినా, వారి జీవిత విధానాలు, ఆర్థిక, సాంఘిక, విద్యా, వైద్య రంగాలలో వెనుకబడినతనాన్ని తెలుసుకోడానికి ఉపకరించినది.

వివిధ రాష్ట్రప్రభుత్వాలు వెనుకబడిన తరగతుల ప్రజల అభివృద్ధికి విచారణ సంఘాలను నియమించి వారి పురోభివృద్ధికి వివిధ కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తున్నాయి.

కమిటీల కృషి

మన రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల స్థితిగతులను పరిశీలించి వారి పురోభివృద్ధికి తగు మార్గాలను చేయడానికి మన రాష్ట్ర ప్రభుత్వం అనంతరామన్ అధ్యక్షతన 1968 ఏప్రిల్‌లో దర్యాప్తు సంఘాన్ని నియమించింది.

ఈ దర్యాప్తు సంఘం రాష్ట్రంలో వివిధ జిల్లాలలోనేకాక పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, మైసూరు, కేరళ రాష్ట్రాలను కూడా సందర్శించి సమగ్రమైన రిపోర్టును ప్రభుత్వంవారికి 1970 జూన్‌లో సమర్పించడం జరిగినది. మన రాష్ట్రంలో కమ్మరి, కుమ్మరి, దొమ్మరి దేవంగ, పాలి, రజకులు, నాయీ బ్రహ్మణులు మొదలైన 92 కులాలకు చెందిన వారిని వెనుకబడిన తరగతులుగా గుర్తించడం జరిగినది జనాభాలో నూటికి 67 మంది ప్రజలు వెనుకబడిన తరగతులకు చెందివున్నారు.

దర్యాప్తు రిపోర్టును కాపీ పథముందు, ప్రాంతీయ సంఘం ముందువుంచి వారి అభిప్రాయాలనుకూడా తెలుసుకున్న పిదప వెనుకబడిన తరగతుల ప్రజలకు ఉద్యోగ నియమకాలలో వృత్తి విద్యా కళాశాలలో కొన్ని రిజర్వేషన్లు కలుగచేస్తూ 1970 సెప్టెంబరులో ప్రభుత్వం ఉత్తర్వును జారీచేసినది.

రాజ్యాంగ సమస్యలు

ఆ ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు నిర్ణయించగా ప్రభుత్వంవారు వెంటనే సుప్రీంకోర్టువారికి అప్పీలుచేయడం జరిగింది. సుప్రీంకోర్టువారు వెనుకబడిన తరగతులవారికి ప్రత్యేక సౌకర్యాలను కలుగచేయడం రాజ్యాంగ సమ్మతమని నిర్ణయం చేశారు.

దీనితో రాజ్యాంగ సంబంధమైన ఇబ్బందులు తొలగిపోయాయి వెనుకబడిన తరగతుల ప్రజలకు ప్రత్యేక సౌకర్యాలను కలుగచేయడం కులతత్వాన్ని ప్రోత్సహించడం కాదు. అది సాంఘికన్యాయం అని నేడుగా చెప్పనవసరం లేదు.

సామ్యవాద సమాజం ప్రాతిపదికగా గలవన భారత నిర్మాణం మన ధ్యేయం.

కొన్ని కులాలవారికి వారు చేసే వృత్తులను బట్టి గౌరవం లేకుండా పోయినది. వృత్తుల దృష్ట్యా సమాజంలో వారికి సరుకబడి లేదు పరిగణ, అధికారం అంతకంటె ఆశించలేని పరిస్థితులు ఎదుర్కొనవలసి వచ్చినది.

ప్రభుత్వం గుర్తింపు

ఈ విధంగా కొంతకాలం నుంచి కొన్ని కులాల ప్రజలను సమాజానికి దూరంచేయడం జరిగినది.

వారి ఆర్థిక స్థితిగతులు, జీవన విధానాలు సాంఘిక వైద్యాపక వైద్య పద్ధతులలో వెనుకబడినవారు ఎవరికైనా ఆందోళన కలిగించకమానదు.

ఈ విధంగా విపరీతమైన అసమానత్వాలతో సామ్యవాద సమాజ నిర్మాణం సాధ్యంకానిది ప్రభుత్వం గుర్తించినది. సమాజానికి ఒకవర్గం ప్రజలను దూరంచేయడం నాగరిక దేశానికి అవమానకరం.

మారిన పరిస్థితులకు అనుగుణంగా విప్లవాత్మకమైన మార్పులు సమాజంలో వస్తున్నాయి.

కొన్ని సూచనలు

కోట్లాదిగా వున్న వెనుకబడిన తరగతుల ప్రజల ఆర్థిక, సాంఘిక అభ్యున్నతికి రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు మరికొన్ని అభ్యుదయ కార్యక్రమాలను వెంటనే చేపట్టి అమలుచేయడం ఎంతేని అవసరం.

అనంతరామన్ కమిషన్ సిఫారసుల దృష్ట్యా వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి వివిధ కార్యక్రమాలను చేపట్టి అమలుపరచడానికి సీనియర్ అధికారి యాజమాన్యాన ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయవలసి వున్నది.

వెనుకబడిన తరగతుల ప్రయోజనాలకు అనుగుణంగా కార్యక్రమాలను రూపొందించి అమలుపరచడానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసి కేబినెట్ హోదా గల మంత్రిని నియమించవలసి వున్నది.

వెనుకబడిన తరగతుల ప్రజల సంక్షేమానికి సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయవలసివున్నది.

ప్రణాళికా కార్యక్రమాల వెనుకబడిన తరగతుల ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వవలసి వున్నది.

ప్రయివేటు, ప్రభుత్వం యాజమాన్యంలోగల సంస్థలలో వెనుకబడిన తరగతులకు ఉద్యోగ నియామకాలలో ప్రాధాన్యం కలిగించవలసివున్నది.

స్వీయ ఉపాధికల్పన పథకాలకింద వెనుకబడిన తరగతుల ప్రజలకు ఉపాధిని కల్పించవలసివున్నది.

గృహవసతి కార్యక్రమాలను చేపట్టాలి.

వెనుకబడిన తరగతుల ప్రజల అభ్యున్నతికి వివిధ రంగాల సహకార సంఘాలను ఏర్పాటుచేసి ఆర్థిక పరిపుష్టిని కలుగచేయవలసి వున్నది

రాజ్యాంగాన్ని తగు విధంగా సవరించి వెనుకబడిన తరగతుల ప్రజలకు కొత్త రక్షణను కల్పించవలసివున్నది.

— శ్రీ దాసరి ఆదినారాయణ

నికొటైన్ లేని కొత్తరకం పొగాకు

న్యూఢిల్లీ, మే 7—ఒక ఇండియన్ పొగాకు రైతు ప్రపంచంలో ప్రప్రథమంగా కృత్రిమంగా దాదాపు నికొటైన్ రహితమైన పొగాకును పండించారు.

ఇండియన్ టొబాకో ఇన్‌స్టిట్యూట్ ఈ కొత్తరకం పొగాకు విత్తనాన్ని గురించి తెలుపుతూ, పొగాకు మొక్కలను దాని కుటుంబానికి చెందిన ఇతర మొక్కల వేళ్ళలకి వంపడం ద్వారా నికొటైన్ తక్కువగావుంటే పొగాకు విత్తనాన్ని రూపొందించడం జరిగినట్లు వెల్లడించిం పొగాకులో నికొటైన్ కావడానికి వేళ్ళ మూలకారణమని, ఇతర మొక్కలమీద పెరిగే పొగాకులో నికొటైన్ వుండదని ఆ సంస్థ వివరించింది.

పరిశోధనలో వెల్లడైన పరిణామాలు రైతు పండించిన విజయాన్ని ధ్రువపరిచాయి. పొగాకులో సాధారణంగా 1.5 శాతం మేరకు నికొటైన్ వుంటే దాని ఆకులో 0.16 శాతం మాత్రమే వుంటుంది.

ఒకే కాన్పులో అయిదుగురు పిల్లలు : ఇద్దరి మృతి

లండన్, మే 8—నార్తాంప్టన్‌కు చెందిన శ్రీమతి సుసాంకు ఒకేకాన్పులో జన్మించిన అయిదుగురు పిల్లలలో ఇద్దరు పిన్న మరణించారు

1972 మే 8 సోమవారం

శ్రీ పరీధావి నామ సంవత్సర ఆధిక వైశాఖ బహుళ దశమి దశమి: రా॥ 4.39, శతభిషం: పా॥ 6.22 వర్జ్యం: రా॥ 12.21 నుంచి 1.51 వరకు

1972 మే 9 మంగళవారం

శ్రీ పరీధావి నామ సంవత్సర ఆధిక వైశాఖ బహుళ ఏకాదశి. ఏకాదశి: రా॥ 12.05, పూర్వాభాద్ర: పా॥ 4.48 వర్జ్యం: రా॥ 1.32 నుంచి 2.59 వరకు

"తమసోమా జ్యోతిరమయ"

ఆంధ్రజ్యోతి

275 వేలు విలువచేసే సరకుల పట్టివేత

బొంబాయి కస్టమ్స్ శాఖ అధికారులచే

బొంబాయి, మే 7— కస్టమ్స్ శాఖలోని సముద్ర జలాల విభాగపు శిక్షణపార్టీ దాంద్రా ప్రాంతాలలో నిన్న 2 లక్షల 75 వేల రూపాయలు విలువచేసే అక్రమ సరకులను స్వాధీనం చేసుకొన్నది.

రెండు లక్షల రూపాయల విలువగల పాత వస్త్రాలు, చేతిగడియారాలు స్వాధీనం చేసుకొన్నారు.

చేనేత వస్త్రాల కొనుగోలుకు కోటి రూపాయల ఋణం

కేంద్రాన్ని రాష్ట్రం కోరుతున్నట్టు మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" సతివిరి) హైదరాబాద్, మే 7—

వచ్చే సీజన్‌లో జూన్, జులై ఆగస్టు నెలలలో చేనేత వస్త్రాలను ఖరీదు చేయడానికి కోటి రూపాయల మేరకు ఋణం మంజూరు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు రాష్ట్ర మంత్రి శ్రీ జి. రాజారామ్ మొన్న సాయంత్రం ఇక్కడ తెలిపారు.

రాష్ట్ర చేనేత పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జి రాజారామ్ మొన్న సాయంత్రం న్యూఢిల్లీ నుంచి ఇక్కడికి తిరిగివచ్చి విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు.

జూన్, జులై, ఆగస్టు మాసాలలో చేనేత కార్మికుల వద్దనుంచి చేనేత వస్త్రాల నిల్వలను ఖరీదు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఈ పథకం ప్రకారం ఎకైన్ సంస్థల ద్వారా చేనేత కార్మికుల వద్ద నుంచి చేనేత వస్త్రాల నిల్వలను కొనుగోలు చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

ఈ ఏర్పాటు వల్ల చేనేత వస్త్రాల మార్కెటింగ్ ప్రతిష్ఠంగా వుండదని అన్నారు ఇతర నెలలలో కూడా చేనేత కార్మికుల వద్ద నుంచి వస్త్రాల నిల్వలను కూడ వెంట వెంటనే మార్కెటింగ్‌కు తరలించడం జరుగుతుందని ఆయన చెప్పారు. వివాహాలు జరిగే రోజులు, పండుగలు దగ్గరపడుతున్న కారణాన చేనేత వస్త్రాలకు మంచి గిరాకీ వుంటుందని అన్నారు.

చేనేత పరిశ్రమకు చట్టబద్ధమైన బోర్డు

కేంద్ర ప్రభుత్వం, భారీ కమిషన్ పద్ధతులలో చేనేత పరిశ్రమకు చట్టబద్ధమైన బోర్డును ఏర్పాటు చేసే ఉద్దేశం వున్నట్టు రాష్ట్రమంత్రి జి. రాజారామ్ తెలిపారు.

తదనుగుణంగా ఏర్పాటు అయ్యే ఈ బోర్డు చేనేత పరిశ్రమకు సంబంధించిన వివరాలను చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడం మొదలైన బాధ్యతలను నిర్వహిస్తుందన్నారు.

దేశ జనాభాలో 10 శాతం మంది చేనేత పరిశ్రమపై ఆధారపడి వున్నారనీ రాష్ట్రములో 35 లక్షలమంది చేనగ్గాలపై ఆధారపడి జీవనయాత్ర చేస్తున్నారనీ మంత్రి శ్రీ జి. రాజారామ్ చెప్పారు.

వందకోట్ల రూపాయలు విలువచేసే చేనేత వస్త్రాల నిల్వలను ఇక్కడినుంచి విదేశాలకు ఎగుమతిచేయడం జరుగుచున్నదని ఆయన తెలిపారు.

ఈ వారంలో ఢిల్లీలో జరిగిన అఖిల భారత చేనేత కార్మికుల పదవ్ను విక్రయ నిర్ణయ సంఘ సమావేశానికి తాను అధ్యక్షత వహించినట్టు మంత్రి శ్రీ రాజారామ్ తెలియజేశారు.

తాను ఢిల్లీలో వున్న సమయంలో కేంద్ర ఆర్థిక విదేశ వాణిజ్య వ్యవహారాల శాఖల మంత్రులు శ్రీ సి. డి. దేశాయ్‌ను శ్రీ కె. సి. కార్తికేయను కలుసుకొని వారితో చేనేత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించినట్లు ఆయన చెప్పారు.

రోడ్డు రవాణా జాతీయకరణ పథకం అమలు సమస్య

సూచనలు చేయడానికి కేంద్రంచే సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ మే 7— రోడ్డు రవాణా జాతీయకరణ పథకాలను త్వరితంగా అమలు జరపడానికి మార్గాలను ప్రస్తుత తరుణంలో అవసరమైన సవరణలను సూచించడానికి కేంద్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నది.

ఈ సంఘంలో పంజాబ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు వుంటారు.

ఏన్ఎ ఇక్కడ జరిగిన రవాణా అభివృద్ధి మండలి స్థాయీ సంఘం సమావేశంలో ఆ సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం చేశారు. సమావేశానికి రవాణాశాఖ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ అధ్యక్షత వహించారు.

ఆ సంఘం తన నివేదికను ఆగస్టు 15 నాటికి సమర్పిస్తుంది. సెప్టెంబరులో సమావేశ మౌతుందని భావిస్తున్న రవాణా అభివృద్ధి మండలి సమావేశంలో ఆ నివేదికపై చర్చలు జరుపుతారు

ముల్కీ రూల్స్‌పై కాన్‌స్టిట్యూషన్ బెంచ్‌చే విచారణ!

న్యూఢిల్లీ, మే 7—ముల్కీ నిబంధనలు అన్యాయమైనవనీ, వెల్లడవనీ హైకోర్టు కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పీలు చేయగా సుప్రీంకోర్టు నిన్న విచారణ ప్రారంభించింది.

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నివాస నిబంధనలు అర్హత పేర్కొనగా ఈ ముల్కీ నిబంధనల మేరకు వెల్లడుతున్నవని అటువంటి ముల్కీ నిబంధనలు చెలునా, చెలవా అన్న సమస్యపై హైకోర్టులోనే రెండు పరిబెంచెస్ మధ్య విరుద్ధమైన అభిప్రాయాలు కలవని రాష్ట్ర ప్రభుత్వం తరఫున లాయర్ వాదించారు

ఈ విషయంలో రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే ప్రధానమైన సమస్య వున్నందు వల్ల ఈ అప్పీలును సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచే విచారించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం వాదించింది.

జులై 17 వ తేదీన వేసవి సెలవులు అనంతరం కాన్‌స్టిట్యూషన్ బెంచ్ విచారణ ప్రారంభమైనప్పుడు ఈ అర్జీపై తీర్పు ఇవ్వవచ్చునని జస్టిస్ హెగ్డే నిర్ణయించారు.

ప్రధాని కోసిగిన్‌తో శ్రీ ఎల్.ఎన్. మిశ్రా చర్చలు

భారత—రష్యా ఆర్థిక సహకారంపై

మాస్కో, మే 6— ఇండియా విదేశ వాణిజ్య మంత్రి శ్రీ ఎల్ ఎన్. మిశ్రా నిన్న ఇక్కడి ప్రధాని కోసిగిన్‌ను కలుసుకుని ఇండో-సోవియట్ ఆర్థిక సహకారాన్ని గురించి చర్చించారు.

రెండుదేశాలమధ్య ఆర్థిక సంబంధాల మెరుగుదలకు సోవియట్ యూనియన్ ఇచ్చిన రాజకీయ ప్రాధాన్యానికి చిహ్నమని భావిస్తున్నారు.

ఈ సమావేశానికి భారత రాయబారి డాక్టర్ కె ఎస్. షెల్వంకర్, సోవియట్ యూనియన్ విదేశ వాణిజ్యమంత్రి నికోలాయ్ పట్రోలిచెవ్ హాజరైనారు.

విదేశాలలో శ్రీ ధార్ చేసిన ప్రకటనలు

స్పీకర్ ఢిల్లాన్ సమర్థన

న్యూఢిల్లీ, మే 7— ఇండో-పాకిస్తాన్ సంభాషణలకు ఇండియా ప్రతినిధిగా వెళ్ళిన శ్రీ డి.పి. ధార్ విదేశాలలో చేసిన ప్రకటనలు పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధంగా లేవంటూ ప్రభుత్వం చెప్పిన సమాధానంతో తాను పూర్తిగా సంతృప్తి చెందినట్టు స్పీకర్ శ్రీ ఢిల్లాన్ మొన్న లోకసభలో ప్రకటించారు.

ఎవరైనా మంత్రి విదేశాలకు వెళ్ళినపుడు పార్లమెంటుసమావేశం వుండగా సభలో ప్రకటన చేయడం ప్రభుత్వం విధి అని శ్రీ పమరగుహా అన్నారు.

మాజీ ఎమ్. ఎల్. ఎ. వితరణ

సైనిక కుటుంబాలకు 27 ఎకరాల బహూకృతి

("ఆంధ్రజ్యోతి" సతివిరి)

హైదరాబాద్, మే 7— ప్రధాని శ్రీమతి ఇందిర కడపన శుక్రవారంనాడు హైదరాబాద్ వచ్చినప్పుడు మాజీ శాసనసభ్యుడు శ్రీ జి. సత్యనారాయణ జవానులకు వేద్యయోగ్యమైన 27 ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలను అందజేశారు.

సైనిక కుటుంబాలకు వేద్యార్థమైన భూమిని బహూకరించడం దేశంలో బహుశా ఇదే మొదటిసారి కావచ్చునని తెలుస్తున్నది. హైదరాబాద్ కంకరవని రూటులో మెయిన్‌రోడ్డుమీద చేవెల్ల తాలూకాలోని దురితానపల్లిలో ఈ భూమి వుంది. ఇది వేద్యానికి తక్కువ భూమి.

శ్రీ సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.కె. రావును కలుసుకొని ఆ భూమిని మూడు లేక నాలుగు కుటుంబాలకు ఇవ్వవచ్చునని అన్నారు. స్వల్ప వ్యవధిలో వేద్యం కిందకు తీసుకొనిరావడానికి ప్రతిపాదనలు కూడా చేశారు.

శ్రీ సత్యనారాయణ ప్రతిపాదనపరకారం మొత్తం భూమిలో పెద్ద బావిని త్రవ్వవచ్చును, అంతేకాక పన్నుకాలు రైతుల సహాయ పథకం కింద రైతులు సహాయం పొందవచ్చును.

ఎవరికి భూమిని ఇవ్వాలన్నది ప్రభుత్వం ఇష్టాయిష్టాలకు వదలివేశారు.

నెలరోజుల పోరాటంలో సైగాన్‌కు భారీ నష్టాలు

90,000 మంది సైనికులు మరణించడమో, గాయపడడమో జరిగిందట

హ్యూ నగరానికి చేరువలో యుద్ధ ప్రజ్వలన

హాంకాంగ్, మే 7—

దక్షిణ వియత్నాంలో నెలరోజులుగా జరుగుతున్న యుద్ధంలో సైగాన్ సైన్యం విపరీతంగా నష్టాలకు గురైనదని, హెచ్చుగా ఆయుధాలను కూడా నాశనం చేయడం జరిగిందని వియత్నాం జాతీయ విమోచన సంఘటన ఒక ప్రకటనలో పేర్కొన్నది.

నెల రోజులుగా జరుగుతున్న పోరాటంలో సైగాన్ సైన్యంలో 90,000 మంది మరణించడమో గాయపడడమో లేదా ఖైదీలుగా చిక్కడమో జరిగిందని జాతీయ విమోచన సంఘటన ప్రకటించింది.

రెండు వేలకు పైగా ఎయిర్ క్రాఫ్ట్, ఎనిమిది సాయుధ శకటాలు దగ్ధాలు 19 శతఘ్నులు దగ్ధాలు నాశనమయినట్టు ఆ ప్రకటనలో వివరించారు.

750 టాంకులు లేదా సాయుధ శకటాలు ధ్వంసం చేయడమో పట్టుకొనడమో జరిగిందని వివరించారు

2,300 మిలిటరీ ట్రక్కులను, 400 శతఘ్నులను, వేలాది తుపాకులను నాశనం చేయడమో, స్వాధీనపరచుకొనడమో జరిగింది.

ఈ నష్టాలకుతోడు 530 విమానాలను నాశనం చేయడమో కూల్చివేయడమో జరిగింది. 69 చిన్న, పెద్ద నౌకలను ముంచివేశారు.

క్వాంగ్‌ట్రి రాష్ట్రం హస్తగతం

క్వాంగ్‌ట్రి రాష్ట్రం మొత్తం సైగాన్ సైన్యంనుంచి విముక్తి చేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మొత్తం 20 000 జనాభాగల ప్రాంతాలను విముక్తి చేశారు.

ఆరు విమానాల కూల్చివేత

ఆరు అమెరికన్ విమానాలను కూల్చివేసినట్టు ఉత్తర వియత్నాం నిన్న ప్రకటించింది.

ఉత్తర వియత్నాంపై దాడికి ఈ విమానాలు వచ్చాయని హానోయ్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఆరు యుద్ధనౌకలకు నష్టం

ఉత్తర వియత్నాం తీర ప్రాంతంలో తిరుగుతున్న ఆరు అమెరికన్ యుద్ధనౌకలకు కూడా నష్టం కలిగించినట్టు ఉత్తర వియత్నాం ప్రకటించింది.

ఇంతవరకు ఉత్తర వియత్నాంలో 3551 అమెరికన్ విమానాలను కూల్చివేశారు

మరొక దక్షిణ వియత్నాం జనరల్‌కు ఉద్వాసన

క్వాంగ్‌ట్రి నగరంవద్ద సైనికులకు అధిపత్యం వహించిన జనరల్‌ను దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ థియూ నిన్న తొలగించారు.

లెఫ్టినెంట్ లెగియోన్‌ను మైనర్ దళాల అధిపత్యంనుంచి తొలగించి, ఆయనకిందనే పనిచేసిన కర్నల్ బుయిథిలాన్ నియమించారు.

క్వాంగ్‌ట్రీనగరం పతనమయిన తరువాత మొత్తం ముగ్గురు జనరల్సును కీలకమైన పదవుల నుంచి తొలగించారు.

దక్షిణ వియత్నాం స్థావరం కమ్యూనిస్టుల కైవసమయింది.

ఈ పోరాటంలో వందమంది దక్షిణ వియత్నాం సైనికులు మరణించారు.

మెథా రంగంలో ఆరు కమ్యూనిస్టు టాంకులను ధ్వంసం చేసినట్టు అమెరికన్ పైలట్స్ అన్నారు.

కడచిన నాలుగు రోజులలోను నాలుగు అమెరికన్ విమానాలను కూల్చివేసినట్టు అమెరికా ప్రతినిధులు అంగీకరించారు తొమ్మిది మంది పైలట్స్ జాడ తెలియలేదు.

హ్యూ నగరం సమీపంలో పోరాటం

హ్యూ నగరానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో నిన్న కమ్యూనిస్టులకు, దక్షిణ వియత్నాం సైన్యానికి పోరాటం జరిగింది

కాంబుమ్ రాష్ట్రంలో బి 52 విమానాలు పది పర్యాయాలు నిన్న దాడి చేశాయి.

మూడు రోజులపాటు కొంత ప్రశాంతంగా వున్న యుద్ధ రంగంలో తిరిగి పోరాటం ప్రజ్వరిల్లింది.

సెనెటర్ కెనెడీ విజ్ఞప్తి

వియత్నాంలో ప్రస్తుత పోరాటంలో చిక్కుకొన్న వేలాది శరణార్థులకు సహాయం చేయడానికి అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ వెంటనే కార్యం కలుగజేసుకోవాలని సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ నిన్న విజ్ఞప్తి చేశారు.

పోరాట ప్రాంతంలో పౌరులకు సహాయం చేసే దళాలకు అవరోధం కలిగించవలదని ఆయన కమ్యూనిస్టులు, దక్షిణ వియత్నాం సైన్యాధిపతులను కోరారు.

మొత్తం వియత్నాంలో 500 0000 మంది శరణార్థులు సురక్షిత ప్రాంతాలకు తరలివస్తున్నారని అన్నారు. ప్రస్తుత పోరాటంలో వేలాది మరణించడమో గాయపడడమో జరిగిందని అన్నారు.

తటస్థ మండలం ఏర్పాటుకు రెడ్‌క్రాస్ కృషిచేయగలదని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

నామ్‌ఫెన్‌లో పోరాటం

కమ్యూనిస్టుల కాల్పులు : పదిమంది మృతి

నామ్‌ఫెన్, మే 7— నామ్‌ఫెన్‌లో నివాస ప్రాంతాలపై కమ్యూనిస్టు సేనలు నిన్న రాకెట్లతో కాల్పులు జరపగా కనీసం పదిమంది ప్రజలు మరణించారని, మరి 30 మంది గాయపడ్డారని సైనిక వర్గాలు చెప్పారు

స్థానిక కాలమానం ప్రకారం నిన్న తెల్లవారుఝామున రెండు గంటలకు జరిగిన ఈ దాడిలో దాదాపు 30 గృహాలు ధ్వంసం కావడమో నష్టపడడమో జరిగింది.

82 ఎం. ఎం., 240 ఎం.ఎం, రాకెట్లతో పెక్కు రైలువ్యాగన్లపై కూడా కమ్యూనిస్టులు దాడిచేశారు.

హానోయ్ విజ్ఞాపన

పారిస్ శాంతి చర్చలను తిరిగి ప్రారంభించాలని హానోయ్ రేడియో విజ్ఞప్తిచేసింది.

"దురాక్రమణను" కొనసాగించడానికి పారిస్ చర్చలను అమెరికా వినియోగిస్తున్నదని ఆ రేడియో ఆరోపించింది.

వియత్నాం సమస్యకు రాజకీయ పరిష్కారం సాధించాలనే లక్ష్యంతో తాము ఎప్పుడు సంప్రతింపులకు సిద్ధంగా వున్నామని హానోయ్ రేడియో ప్రకటించింది.

దక్షిణ వియత్నాంకు అమెరికా ఆయుధాల సప్లయి

దక్షిణ వియత్నాంకు ఆయుధాల సప్లయి గురించి అమెరికా ఉన్నతాధికారులు దక్షిణ వియత్నాం ప్రతినిధులతో సైగాన్‌లో నిన్న సంప్రతింపులు ప్రారంభించారు.

ఉత్తర వియత్నాం దాడిని తట్టుకొనడానికి దక్షిణ వియత్నాం సైన్యానికి చెందిన అధికారులలో మరికొన్ని మార్పులను తీసుకొస్తున్నారు.

అమెరికా సైనికుల సంఖ్య పెరుగుదల

17 వ అక్షాంశ రేఖకు దక్షిణంగా వున్న అమెరికా సైన్యం ఉపసంహరణకు తగిన రక్షణ ఇవ్వడానికి అమెరికా సైనికుల సంఖ్యను పెంచారు.

ఈ రక్షణ కార్యక్రమంలో 6000 మంది అమెరికన్ సైనికులు పాల్గొంటున్నారు వచ్చే జులైనాటికి వియత్నాంలో 40,000 మంది అమెరికన్ సైనికులు మాత్రమే వుండాలని ప్రెసిడెంట్ నిక్సన్ చేసిన నిర్ణయంలో మార్పువుండదు

ఆధునిక ఆయుధాలు

కమ్యూనిస్టు దాడిని ఎదుర్కొనడానికి అవసరమైన ఆధునిక ఆయుధాలను జర్మనీనుంచి అమెరికా దక్షిణ వియత్నాంకు అందజేస్తున్నది. టాంకులను ధ్వంసం చేసే రాకెట్లను ప్రయోగించే హెలికాప్టర్లను జర్మనీనుంచి తరలిస్తున్నారు.

75 పాంటమ్ యుద్ధ విమానాలు

వియత్నాంకు అమెరికా తరలిస్తున్నదట

వాషింగ్టన్, మే 7— అగ్నేయ ఆసియాకు అమెరికా త్వరలో 75 ఎఫ్-4 పాంటమ్ యుద్ధ విమానాలను తరలిస్తుందని అమెరికా రక్షణ శాఖ ప్రకటించింది.

ఉత్తర వియత్నాం వైమానిక పోరాటాన్ని విలువుపుదం చేయడానికి విమాన దాడులను మరింత ఉధృతంగా కొనసాగించడానికి ఈ విమ

రాష్ట్రంలోని హరిజనులకు 55 వేల ఇళ్ల నిర్మాణం

10కోట్ల ఖర్చుతో ప్రారంభించినట్టు సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కడప, మే 7—

రాష్ట్రంలోని హరిజనులకు గృహ వసతి కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్ల రూపాయల అంచనా ఖర్చుతో 55,546 ఇళ్ళను నిర్మించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమం శాఖ డైరెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ ఈ నెల రెండవ తేదీన ఇక్కడ విలేకరులకు చెప్పారు.

దుర్బల వర్గాలవారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులలో మార్పులు తీసుకొనివచ్చే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఇళ్ళ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. 55 వేల ఇళ్ళలో 45 వేల ఇళ్ళనిర్మాణం జూన్ నెలాఖరుకు పూర్తి అవుతుందని శ్రీ వేణుగోపాల్ పేర్కొన్నారు. వచ్చే నెలాఖరుకు పూర్తి అయ్యే 45 వేల ఇళ్ళను హరిజనులకు, గిరిజనులకు, షెడ్యూలు తెగలవారికి ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు.

కడప జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి. గిరి జిలాలోని హరిజనులకు దుర్బల వర్గాలవారికి గృహవసతి కల్పించడానికి చేస్తున్న కృషిని సాధించిన ప్రగతిని ప్రస్తావించి, ఆయనకు అభినందనలు తెలిపారు.

హరిజనులకు, వెనుకబడినవర్గాలవారికి, తదితర దుర్బల వర్గాలవారికి ఇళ్ళు నిర్మించి ఇవ్వడానికి నిర్దేశించిన కార్యక్రమాల అమలుకు జీవిత బీమా సంస్థ అందచేస్తున్న సహాయం సహకారాల గురించి సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు వివరించారు.

రేడియోద్వారా, ఇతర సంస్థలద్వారా పనిచేసే హెచ్చరికలు చేయవలసిన అవసరాన్ని గురించి డాక్టర్ కోదేశ్వరమే వివరించారు.

ఒరిస్సాకోస్తాకు తుపాను నివారణ ప్రణాళిక

పూరి, మే 7— ఒరిస్సాలోని కోస్తా ప్రాంతాలకి తుపాను నుంచి కాపాడే పథకాన్ని వర్తింపజేయాలని కేంద్రప్రభుత్వం నియమించిన కమిటీ సిఫారసు చేసింది.

అమెరికా, జపాన్, హాంకాంగ్‌లలో ఇటీవల వచ్చిన తుపానులద్వారా ప్రయోజనకరమైనవిగా నిరూపితమైనట్టు వాతావరణ పరిశోధనాలయాల డైరెక్టరు జనరల్ డాక్టర్ పి. కోదేశ్వరమే తెలియజేశారు.

రేడియోద్వారా, ఇతర సంస్థలద్వారా తుపాను హెచ్చరికలు చేయవలసిన అవసరాన్ని గురించి డాక్టర్ కోదేశ్వరమే వివరించారు.

ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం వ్యవహారాలు

శ్రీ ఏకా సుబ్బారావు విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 7 — ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం వ్యవహారాలపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఇటీవల తొలగింపబడిన సభ్యుడు దుర్గా కళామందిర్ కార్యదర్శి శ్రీ ఏకా సుబ్బారావు నేడొక పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు.

ప్రస్తుత కార్యవర్గ సభ్యులు, నాట్య సంఘం వ్యవహారాలకు విధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన తెలియజేశారు.

నాట్య సంఘం లక్ష్యాలు ఉత్కృష్టంగా వున్నవాటిని నిర్వహించడంలో ప్రస్తుత కార్యవర్గం విఫలమైందని శ్రీ సుబ్బారావు పేర్కొన్నారు.

ఎన్నికల్ 16 వ తేదీన జరగవలసివున్న సర్వసభ్య సమావేశం జరగడానికి వీలు లేదని తొలగింపబడిన మరొక సభ్యుడు శ్రీ కె. కామేశ్వరావు. సిటీ మెజిస్ట్రేట్ కోర్టులో సివిల్ పెట్టుకున్న పరిణామంగా సభ్యత్వం రద్దుచేయబడిన నాట్యసంఘానికి చెందిన వస్త్రాలను ఒక ప్రత్యేక కమిటీ స్వాధీనం చేసుకొనడం జరిగింది.

1968 - 1970 మధ్యకాలంలో, నాట్య సంఘానికి లక్షయాభై వేల రూపాయల నష్టమొచ్చాయి. ఇంత పెద్దమొత్తాన్ని కళాభివృద్ధికై ఒక నిర్మాణాత్మక కార్యక్రమానికి వెచ్చించక, ప్రయాణభత్యాలను, హోటలు నిర్వహించుటకు తదితర గుత్తేదారులు వుండని కార్యక్రమాలకు వినియోగించడం జరిగిందని శ్రీ సుబ్బారావు ఆరోపించారు.

రాష్ట్రంలో వి. అయిదు జోన్లలో రంగస్థల నిర్మాణానికి 'రక్త కన్నీరు' నాటకం ద్వారా వసూలు చేసిన డబ్బు లెక్కలు సక్రమంగా లేవని. వసూలైన మొత్తం కన్నా తక్కువ మొత్తం చూపెడుతూ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ సంవత్సరం జరిగిన ఆడిట్ నివేదిక ప్రకారం నాట్యసంఘం అంతకు ముందు రెండు సంవత్సరాలు ఆడిట్ ఎందుకు జరగలేదని ఆయన ప్రశ్నించారు.

నాట్యసంఘం పేరుమీద ఏర్పాటు చేసిన ప్రదర్శనల డబ్బును సక్రమంగా నాట్య సంఘానికి జమకట్టడం జరగలేదని ఆయన ఆరోపించారు.

హైదరాబాద్‌లో ఆర్మీనియన్ ప్రతినిధివర్గం

హైదరాబాద్, మే 7—ఇక్కడికి సమీపంలోని ఉప్పుగూడ ప్రాంతంలో ఇటీవల త్రవ్వకాలలో బయల్పడిన ఆర్మీనియాస్థాన వాటికను రాష్ట్ర పురావస్తు ప్రదర్శనశాల డైరెక్టరు శ్రీ అబ్దుల్ వహీద్ ఖాన్ మొన్న నన్న హిజ్‌గ్రేస్ వహన్ తెలియా, డాక్టర్ అరమ్ ఫిమ్ జరియా తదితర సభ్యులు బృందానికి చూపించారు.

కుతుబ్‌షాహీ కాలానికి చెందిన ఈ శ్మశానవాటికను వెలుగులోకి తీసుకువచ్చినందుకు వాటికి భారతీయ పురాతత్వశాఖ లాగా ప్రాముఖ్యత ఇచ్చినందుకు భారత ప్రభుత్వానికి ముఖ్యంగా రాష్ట్రప్రభుత్వానికి హిజ్‌గ్రేస్ కృతజ్ఞతలు తెలియజేశారు.

భారతప్రభుత్వం వ్యక్తంచేసిన సోదర భావంతో కూడి ఉత్సాహానికి, ఉదారమైన విధానానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఆర్మీనియన్ అవశేషాలను భద్రపరచడానికి అబ్దుల్ వహీద్‌ఖాన్ కూడ ఆయన అభినందించారు.

కాంగ్రెసులో చేరికకు శ్రీ కృష్ణమోహన్ నిర్ణయం

కాకినాడ, మే 7— పెంట్రల్ స్కూల్స్ సహచరుల వియోగశోకం నుంచి రాష్ట్ర శాసనమండలికి ఎన్నికైన శ్రీ వి. కృష్ణమోహన్ త్వరలో కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీలో చేరనున్నట్టు ప్రకటించారు.

విశాఖపట్నం నుంచి తిరిగి రాగానే వచ్చి కలవారితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వసంతదాదా ఈ నిర్ణయం గైకొన్నట్టు చెప్పారు.

ఆంధ్ర బ్యాంకిలో సమ్మె పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

నిర్మయం ప్రకటించారని కూడా ఆయన తెలియజేశారు.

1960 వ సంవత్సరం నుంచి రెండు సంఘాలు పనిచేస్తున్నాయని, అందులో ఒక సంఘం పేరు ఆంధ్ర బ్యాంకి ఉద్యోగుల సంఘం అని, రెండవ దాని పేరు ఆంధ్ర బ్యాంకి ఆఫీసర్స్ సంఘమని. అయితే ఆఫీసర్ల సంఘం 1972 జనవరిలో ఉద్యోగుల సంఘంతో విలీనమై పోయిందని బ్యాంకి చైర్మన్ ప్రకటించారు.

ఉద్యోగుల సంఘంలో సభ్యులుగాను, కార్యవర్గ సభ్యులుగాను 1960 నుంచి 1972 వరకు ఆఫీసర్లుకూడా వున్నారన్నసత్యాన్ని కాదనడంలేదని, మేనేజిమెంటు ఆఫీసర్స్ సంఘంతో అనేకసార్లు జీవితత్యాలు, ప్రమోషన్ విధానం వంటి సమస్యలపై ప్రాతిపదికగానూ, మాట మాత్రంగానూ ఒప్పందం చేసుకున్నదని, అయితే ఎన్నడూ కూడా ఉద్యోగుల సంఘం అన్న హోదాల ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు తెలియజేయలేదని, ఇప్పుడు అలా వాదిస్తున్నదని బ్యాంకి చైర్మన్ వివరించారు.

ఉద్యోగులకు, ఆఫీసర్లకు దైనందిన పనులలోగాని, లేదా ఉద్యోగరీత్యా నెలవేరవలసిన పరస్పర ప్రయోజనాలు ఏమీ లేవని శ్రీ గోపాలరావు పేర్కొన్నారు.

వివాదానికి ఉద్యోగులు దైనందిన వ్యవహారాలు చూస్తారని, ఈ పనిని నిర్వర్తించడానికే అధికారాలు గల ఆఫీసర్లు పర్యవేక్షిస్తూ వుంటారు గనుక ఈ రెండువర్గాల మధ్య విధులకు సంఘర్షణకు దారితీసే స్వభావం వుండబోదని ఆయన అన్నారు.

ఎప్పటి పరిణామాలను అప్పుడు మేనేజిమెంట్ ప్రాంతీయ లేబర్ కమిషనర్, కార్మిక మంత్రిత్వశాఖ, బ్యాంకింగ్ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నదని. మేనేజిమెంటు ఢిల్లీలో కార్మిక శాఖ, అఖిల భారత బ్యాంకి ఉద్యోగుల సంఘంతో ఎనిమిదిసార్లు సమావేశమైందని, బొంబాయి, హైదరాబాద్‌లలో రెండుసార్లు సంఘం చైర్మన్ శ్రీ ప్రభాకర్‌తో చర్చలు జరిగినాయనికూడా ఆంధ్ర బ్యాంకి చైర్మన్ తెలియజేశారు.

అన్ని స్థాయిలకు వర్తించే ఒకేఒక సంఘం వుండాలా, అటువంటి సంఘం ఆఫీసర్ల సమస్యల తరపున వాదించవచ్చునా అన్న ప్రధాన సమస్యను సమర్థవంతగా కార్మిక మంత్రి జరిష్కారానికి వదలివేయడానికి మేనేజిమెంటు, అఖిల భారత బ్యాంకి ఉద్యోగుల సంఘం అంగీకరించాయి.

అన్ని స్థాయిల ఉద్యోగులకు ఒకే సంఘంవున్నట్టయితే, అందువల్ల దీర్ఘకాలిక పరిణామాలు మేనేజిమెంట్‌పైనే కాకుండా బ్యాంకింగ్ పరిశ్రమ మొత్తం కంపెనీల రంగంపై వుంటుంది కనుక ఈ వివాదం తనకువదలి వేయవలసిందిగా కార్మిక మంత్రి సూచించినట్టు కూడా శ్రీ గోపాలరావు తెలియజేశారు.

పై వివాదంపై కార్మిక మంత్రి పరిష్కారం కుదిరేలోగా ఆఫీసర్లకు సంబంధించిన ఏ సమస్యపైన కూడా ఆందోళన జరిపే హక్కు ఉద్యోగుల సంఘానికి లేదని ఆయన స్పష్టంచేశారు.

సద్భావంతోను, వివాదం పరిష్కారం కావడానికి అనుకూలం కల్పించే దృష్టితో మాత్రమే క్రొత్తగా ఏర్పడిన ఆంధ్రబ్యాంకి ఆఫీసర్స్ సంఘం 1972 జూన్ 30 వరకు సమిష్టిగా చర్చలు జరపరాదని మేనేజిమెంట్ అంగీకరించినట్టు చైర్మన్ తెలియచేశారు.

సమ్మె కాలానికి జీతం

సమ్మె కాలానికి జీతం వుండదని అయితే ఇందువల్ల ఉద్యోగులకు ఎర్పడే నష్టాలను తగ్గించడానికి గాను 12 నెలవరి వాయిదాలలో ఎగవూడ చేసుకొనే పద్ధతిపై నెల రోజుల జీతం ఇవ్వగలమని ఆయన ప్రకటించారు.

ఉద్యోగుల, ఆఫీసర్లను పర్యేక్షణనుంచి తొలగించిన వారి విషయంలో పాత పూతితో పునః పరిశీలించగలమని, చర్చలు గైకొనాలని భావించినట్టయితే అటువంటి అభిప్రాయంపై కడపటి నిర్ణయాన్ని కేంద్ర కార్మిక మంత్రిశే వదలివేయగలమని కూడా ఆంధ్రబ్యాంకి చైర్మన్ తెలియజేశారు.

ఇటీవలే అవతరించిన ఆఫీసర్స్ సంఘంలో 250 మంది సభ్యులు వున్నట్టు ఆ సంఘం తెలియజేస్తున్నదని, దీనికి మొత్తం 588 మంది ఆఫీసర్లలో 400మంది 215 బ్రాంచిలు పనిచేయడానికి తోడ్పడుతున్నారని. దీని అర్థం ఈ 400 మంది మేనేజిమెంట్ పక్షమని తేలగలదని శ్రీ గోపాలరావు ప్రకటించారు.

కార్మికమంత్రి నిర్ణయం వెల్లడయేవరకు మాటనంగా అవతరించిన ఆఫీసర్ల సంఘంతో సమష్టి సంప్రతింపుల ప్రతినిధిగా గుర్తించి చర్చలు జరపరాదని బ్యాంకి ఉద్యోగుల సంఘం తెలియజేసింది. అయితే 1972 జూన్ 30 వ తేదీలోగా కార్మిక మంత్రి నిర్ణయం ప్రకటించాలని ఆయన తెలియజేశారు.

ఈ వివాదాలలో పెక్కుచిక్కులు కలవు కనుక కార్మిక మంత్రి అభిప్రాయం ప్రకారం బ్యాంకి ఉద్యోగుల సంఘం కోర్కె ఆమోదయోగ్యంకాదని. ఈ సమస్యను కేంద్ర వ్యవహారాల ఆర్థికశాఖ కంటె విస్తృత స్థాయిలో పరిశీలించవలసి వుందని ఆయన అన్నారు.

సభ్యుల సంఖ్య హెచ్చుగానే వున్నందువల్ల మాటలతో హింసలకు బెదరింపులకు గురవుతూ కూడా కర్తవ్యనిష్ఠులైన ఆఫీసర్ల విధులను నిర్వహిస్తున్న ధృవ్య ఉద్యోగుల సంఘం కోర్కె ఆమోదయోగ్యంకాదని ఆయన స్పష్టం చేశారు.

ఇటువంటి పరిస్థితులలో 250 మంది

(మిగతా 2 వ కాలంలో)

జీవితావసర వస్తువుల ధరల అదుపుకు చర్యలు

కంట్రోల్ విధించి, చౌక దుకాణాలు తెరవగలమని ప్రధాని ఇందిర ఉద్ఘాటన

కాంగ్రెసు పార్టీ విధానాలపట్ల విశ్వాసం లేనివారు సంస్థలో వుండడానికి అనుమతించబోమని స్పష్టీకరణ

లక్నో, మే 7—

ధరలపై కంట్రోల్ విధించడం, మరిన్ని చౌకధర దుకాణాలు తెరవడం ద్వారా నిత్యజీవితావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని ప్రభుత్వం దృఢసంకల్పంతో వున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించారు.

పార్టీ కార్యక్రమాలు, విధానాలలో విశ్వాసం కలవారు మాత్రమే కాంగ్రెసు పార్టీలో వుండడానికి అనుమతించగలమని ఆమె కాంగ్రెసు కార్యకర్తల సభలో స్పష్టంచేశారు.

కుమాన్ కొండలలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, సామాన్య మానవుని సంక్షేమానికి, వెనుకబడిన ప్రాంతాలలో నివశిస్తున్నవారి సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమివ్వగలదని ప్రధాని స్పష్టంచేశారు.

గిరిజన ప్రాంతాలలోని ప్రజల స్థితిగతులను మెరుగుపరచడానికి అధిక ప్రాధాన్యమివ్వగలమని ఆమె అన్నారు.

కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రధాని ప్రసంగం

అల్మోరాలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రధాని ప్రసంగిస్తూ, పార్టీ విధానాలు, కార్యక్రమాలపట్ల విశ్వాసం కలవారు మాత్రమే సంస్థలో వుండడానికి అనుమతింపగలమని స్పష్టం చేశారు.

కాంగ్రెసులో చేరదానికి ముందు పార్టీ కార్యక్రమాలు, విధానాలలో తమకు విశ్వాసం వుందో, లేదో తెల్పుకొనాలని ఆమె కోరారు.

ఆర్థిక అభివృద్ధిలో కొనసాగినంతకాలం ఇండియా బలపడుతుందని బహిరంగ సభలో చెప్పారు.

దారిద్ర్యాన్ని తొలగించడం అంతమలభం కాదని, పేదప్రజల స్థితిగతులను మెరుగుపరచడానికి అన్నిరకాల చర్యలు గైకొనగలమని శ్రీమతి గాంధి అన్నారు.

ఇతరుల సహాయంపై ఆధారపడకుండా తమకుతాము సహాయం చేసుకొనడానికి ప్రజలు యత్నించాలని ప్రధాని కోరారు.

సికిందరాబాద్‌లో ప్రముఖ రైల్వే దొంగ అరెస్టు

పోలీసులచే పెక్కు వస్తువుల స్వాధీనం

హైదరాబాద్, మే 7— విజయవాడ - మద్రాసు సెక్షన్‌లో గత సంవత్సరం రైల్వేలో అనేక సూట్‌కేస్ దొంగతనాలు జరిగాయి. క్రైంబ్రాంచి సి. ఐ. డి. పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. అనంతరావు, సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. శ్రీనివాసన్, దర్యాప్తుకుపోయి బొమ్మారెడ్డి అనే 55 సంవత్సరాల వయస్కుడి దొంగను ఇటీవల సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో అరెస్టు చేశారు.

అతనిని రైల్వే మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడం జరిగింది. బొమ్మారెడ్డి నుంచి పోలీసులు ట్రాన్సిస్టర్, విలువైన చీరలు, ఇత్తడి, రాగిపాత్రలు, వెండిగ్లాసు, మొదలైన రెండు వేల రూపాయలు విలువగల వస్తువులను స్వాధీనం చేసికొన్నారు.

దొరికిన వస్తువులలో కొన్నిటిపై మనవ పెట్టి ఉదయలక్ష్మి, మేన పద్మయ్య, కస్తూరి బాషయ్య, పేర్లు వున్నాయి. కనుక వస్తువులు పోయినవారు విజయవాడ రైల్వే పోలీసు కార్యాలయంలోగాని, హైదరాబాద్‌లోని క్రైం బ్రాంచి సి. ఐ. డి. కార్యాలయంలోగాని వివరాలు తెలుసుకోవచ్చునని అధికారులు తెలియజేశారు.

లారీ ప్రమాదంలో ఒకరి దుర్మరణం

మద్రాసు, మే 7— ఆంధ్రప్రదేశ్ నుంచి మద్రాసు వస్తున్న ఒక లారీ మొన్న సాయంత్రం మాదవరం సమీపాన ఎండిపోయిన ఒక చెరువులోకి పడిపోగా ఒకరు వెంటనే మరణించారు. మరి ఆర్గురు గాయపడ్డారు.

లారీ డ్రయివరును అరెస్టుచేసి, కస్టడీలో వుంచారు. గాయపడినవారికి ఆసుపత్రిలో చికిత్సచేశారు.

పట్టణ ఆస్తులపై పరిమితికి త్వరలో ఆర్డినెన్స్

ప్రభుత్వానికి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 7—పరిమితికిమించిన భూములను బదిలీ చేయడాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసినందుకు శాసన సభ్యుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి హర్షం ప్రకటిస్తూ ఒక ప్రకటన చేశారు.

అయిదుగురు సభ్యులుగల కుటుంబానికి పట్టణ ప్రాంతాలలో మూడులక్షల రూపాయలకు మించి ఆస్తి వుండదని, అంతకు మించిన ఆస్తులను బదిలిచేయడానికి నిషేధిస్తూ మరొక ఆర్డినెన్సును వెంటనే జారీ చేయాలనికూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లోని నగరాలన్నింటిలో కడచిన వారం రోజుల నుంచి పెచ్చెత్తున్న పట్టణ ఆస్తుల విక్రయం జరుగుతున్నదని కాంగ్రెసు సోషలిస్టు పార్టీకి వర్తమానం అందిందని, ఈ పరిస్థితులో తక్షణమే ఆస్తులలోకి రాగల ఆర్డినెన్స్‌ను జారీచేయాలనికూడా శ్రీ రామచంద్రారెడ్డి కోరారు.

భూ సంస్కరణలకు సి. పి. ఐ. మద్దతు

న్యూఢిల్లీ, మే 7— భూమి పరిమితులను సంబంధించి కేంద్ర భూసంస్కరణల కమిటీ సిఫారసులను ఏకీభవిస్తూ భూస్వామ్య వర్గాలు తీసుకొనే ప్రతి చర్యను పార్లమెంటులోని కమ్యూనిస్టు పక్షం ఎదుర్కొంటుందని నేడు తెలియజేసింది.

భూస్వాములు, వారి వత్తాసుదార్లు ఈ సమస్యను నీరుగార్చడానికి చేస్తున్న ప్రయత్నాలను గురించి సి. పి. ఐ. భూగరిష్ఠ పరిమితిపై ఎర్పాటుచేసిన సమావేశంలో తీవ్రంగా చర్చించింది. స్వార్థపరుల ఒత్తిడులకు లోనుగాకుండా, కమిటీ సిఫారసులను తప్పక అమలుచేయాలని వార్ధి కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

1971 ఆగస్టు నాలుగవ తేదీన వ్యవసాయ శాఖ మంత్రి పార్లమెంటుకు సమర్పించిన ఈ వివరాలను, ప్రభుత్వ వర్గాలు సాగు చేసిన భూములకు, ప్రైవేజు వర్గాలు సాగు చేసిన భూములకు తేడాను చూపించలేదని సి. పి. ఐ పేర్కొన్నది.

భుట్టో తో అజాద్ కాశ్మీర్ ప్రెసిడెంట్ భేటీ

న్యూఢిల్లీ, మే 6— "ఆజాద్ కాశ్మీర్" ప్రెసిడెంటు సర్దార్ అజల్ కయ్యూమ్ నేడు రావల్పిండిలో ప్రెసిడెంట్ భుట్టోను కలుసుకొన్నట్లు రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

పాక్ ఆక్రమిత కాశ్మీరుకు సంబంధించిన విషయాలను గురించి వారు చర్చించినట్టు ఆ రేడియో తెలియజేసింది

నెలసరి ఆదాయం 15 వందల రూపాయలు

భూములకు పరిమితి విధించడానికి ప్రాతిపదిక కావాలని జనసంఘం సూచన

భావల్పూర్, మే 7— జనసంఘ తన ఆర్థిక తీర్మానంలో ఆర్థిక సంబంధమైన కొన్ని కోర్కెలను నేడు అధికారికంగా శ్రీ భాయిమహావీర్ ఈ తీర్మానానికిచేర్చింది. కొన్ని వివరణలను ప్రతిపాదించారు.

గ్రామీణప్రాంతాలలోని భూములకు పరిమితి విధించడంలో వ్యవసాయ భూములపై నెలకు వచ్చే ఆదాయం 1500 వుండాలన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. కుటుంబ బద్దులపై పరిమితులు విధించడంలో నెలకు రెండు వేల రూపాయల (బద్దు) మొత్తాన్ని దృష్టిలోకి తీసుకోవాలని వివరణలో తెలిపింది. ప్రతి రాష్ట్రానికి విడివిడిగా గ్రామీణ ప్రాంతాలలోని భూములకు పరిమితులు పై మేరకు నిర్ణయించాలని, ఈ ఆదాయంపై ఆధారపడే కుటుంబం సభ్యుల సంఖ్యను భార్య, భర్త, వారి ముగురు మైనర్ పిల్లలు అని నిర్ధారించాలని వివరణలో కోరింది.

నాలవ పంచవర్ష ప్రణాళికా కాలంలోనే దేశప్రజలకు శాశ్వత ఉద్యోగాలకు అవకాశాలు, పిల్లలకు నిర్బంధ ప్రాథమిక విద్యా సౌకర్యాలు, ఉచిత వైద్య సహాయం మంచి సిటీ వసతి అందరికీ గృహవసతి కలుగచేయడానికి కృషిజరగాలని జనసంఘ తన ఆర్థిక తీర్మానం వివరణలో కోరింది.

ఈ విధంగా వివరించిన ఆర్థిక తీర్మానాన్ని జనసంఘ జనరల్ కౌన్సిల్ సమావేశం ఆమోదించింది.

తోటలకు, యంత్రపరికరాలతో నిర్వహించే వ్యవసాయ క్షేత్రాలకు ఇచ్చిన రాయితీని రద్దుచేయాలని, ఇండస్ట్రియల్ స్టాక్లను ముడిపదార్థాలను కేటాయించడంలోగాని, తోటాలు, సర్టిఫికెట్లు, లైసెన్సు ఇవ్వడంలోగాని విద్యుద్యోగులుగా వున్న విద్యార్థులకు ప్రాధాన్యం ఇవ్వాలని వివరణలో సూచించింది.

15 కోట్ల రూపాయల పెట్టుబడితో పెద్ద ఎత్తు గ్రామీణపథకం కార్యక్రమాన్ని ప్రారంభించి, తద్వారా 10 సంవత్సరాలపాటు కొనసాగించగల్గితే మహాపాలన్ వాటిలోచేరే వారికి కనిష్ట వేతనాలు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇవ్వాలని, హరిజనులకు, భూమిలేని పేదలకు, వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి స్వంత పూరీపై పట్టిలేని ఇళ్లకు మంజూరు చేయాలని జనసంఘ ఈ తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

గ్రామీణ కుటీర, లఘు పరిశ్రమలకు కొన్ని వినియోగ వస్తువుల ఉత్పత్తిని ప్రత్యేకించాలని వాటిపై కమిటీ నివేదిక సిఫారసులను అమలు పర్చాలని ప్రభుత్వానికి తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

సింధ్ శరణార్థులకు భారత పౌరసత్వం

ఇటీవలి భారత - పాక్ సంక్షుణ్ణ పరిణామంగా సింధు ప్రాంతం నుంచి భారతదేశానికి వలస వచ్చిన పాక్ శరణార్థులను వెనుకకు పంపకుండా వారికి భారత పౌరసత్వంఇవ్వాలని జనసంఘం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూనే నేడు జరిగిన కార్యవర్గం సమావేశంలో ఒక తీర్మానం చేసింది

స్వాతంత్ర్యసమర యోధుల పెన్షన్ పథకం

కేంద్రంచే రూపకల్పన

న్యూఢిల్లీ, మే 7— స్వాతంత్ర్య సమర యోధులకు పెన్షన్ యిచ్చే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. ఈ పథకం ఆగస్టు 15 వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది.

అర్హులైనంతకు తక్కువ లేకుండా ఉద్యమికి అంకితమైన స్వాతంత్ర్య సమరయోధులకు ఈ పథకం వర్తిస్తుంది, కనీసం నెలకు 200 రూపాయలకు తక్కువ లేకుండా పెన్షన్ ఇస్తారు.

స్వతంత్రులైన స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. వారికి కనీసం నెలకు 100 రూపాయలు ఇస్తారు.

శాస్త్రవేత్త ఆత్మహత్య పట్ల పలువురి ఆందోళన

న్యూఢిల్లీ, మే 6—

వ్యవసాయ శాస్త్ర పరిశోధన మండలిలో సమోవస్థమైన, పరిశోధన కార్యక్రమంపైన విచారణ జరిపించాలని ఆదుగురు స్వతంత్రపార్టీ పార్లమెంటు సభ్యులు నేడు కోరారు.

శాస్త్రవేత్తలు విదేశాలకు వెళ్ళిపోతున్నారని చెప్పి ఆందోళన చేయడం ఎక్కువైందని, కాని, తన మాతృభూమికి తిరిగివచ్చిన ఒక శాస్త్రవేత్తకు "మిరిగిండి" అని వారు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొనడం.

ఆ ప్రకటనపై శ్రీ దయాభాయ్ పటేల్, శ్రీ లోకనాథ మిశ్రా, శ్రీ ఆర్. ఆర్. సింగ్‌దేవ్, శ్రీ కె. సి. పాండా, శ్రీ లోక్సి నాయక్, శ్రీ రామ్ కన్వార్ సంతకాలు చేశారు.

"శాస్త్రవేత్తలలో విశ్వాసం కలిగించాలి"

పరిశోధన మండలిలోని శాస్త్రవేత్తలలో విశ్వాసం పునర్నిర్మించడానికి ఆ సంస్థలో పని విధానంపై విచారణ జరిపించాలని కోరుతూ భారతీయ శాస్త్రవేత్తల సంఘం నేడు జరిపిన అత్యవసర సమావేశంలో తీర్మానించింది.

ప్రధాని ఎర్పాటుచేసిన పార్లమెంటు సభ్యులతో కూడిన సంఘంచే ఆ విచారణ జరిపించాలని వారు ఆ తీర్మానంలో కోరారు.

బోపాల్‌లో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి శ్రీ సుధు దండావతే, డాక్టర్ షా అత్మత్యాగం, ప్రభుత్వపు విరుద్ధకళ్ళ విధానపు పునాదుల్ని కదిలిస్తుందని ఒక ప్రత్యేక ప్రకటనలో తెలియజేశారు.

కమ్యూనిస్టుల ఆందోళన

నేడిక్కడ జరిగిన పార్లమెంటులోని కమ్యూనిస్టు పక్ష సభ్యుల సమావేశంలో డాక్టర్ షా ఆత్మహత్యపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆ విషాద సంఘటనకు దారితీసిన పరిస్థితుల్ని న్యాయ విచారణ జరిపించాలని కోరారు.

త్వరలో కాంగ్రెసు ముఖ్యమంత్రుల సమావేశం

ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఆస్టిన్ ప్రకటన

లూధియానా, మే 7—కాంగ్రెసు ముఖ్యమంత్రులు, కేంద్ర క్యాబినెట్ మంత్రులు పి.సి.సి. అధ్యక్షులు, ఎ.ఐ.సి.సి. వర్కింగ్ కమిటీ సభ్యుల సమావేశం వచ్చే 12 13 తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతుంది. ఆ సమావేశంలో భూసంస్కరణల అమలు, ఎన్నికల వాగ్దానాలు పూర్తి చేయడంగురించి చర్చిస్తారు.

ఈ విషయాన్ని ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ హెన్రీ ఆస్టిన్ విన్న ఇక్కడ ప్రకటించారు. ఆ సమావేశంలోను, జూన్ 1 2 తేదీలలో ఢిల్లీలో జరపాలనుకొన్న ఎ.ఐ.సి.సి. సమావేశంలోను భూసంస్కరణల పై తీవ్రమైన చర్చ ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

భూసంస్కరణల విషయంలో ముఖ్యమంత్రుల మధ్య విబేధాలు లేవని పట్టణ ఆస్తులపై పరిమితి రాష్ట్రాలకి మారుతుందని, కాని, వీలైనంత తక్కువగా వుంటుందని శ్రీ ఆస్టిన్ చెప్పారు.

సినీ ప్రముఖులనుంచి పదేశీకరెన్సీ, వజ్రవైడూర్యాదుల పట్టివేత

బొంబాయి, మే 6— బొంబాయి సినీ ప్రముఖుల ఇండ్లపై ఆదివారపు మూడు రోజులుగా జరిపిన దాడులవల్ల పెద్దఎత్తున ఆభరణాలు, వజ్రాలు, అమూల్యమైన వస్తువులు లభించాయి. ఆదాయపుపన్ను అధికారుల ఆంతరంగాలకు మించి బయల్పడినట్టు తెలుస్తున్నది.

పన్నులు ఎగనేసి అక్రమంగా విదేశాలలో వుంచిన ధనం బయటపడగా లభించిన నగదు కేవలం అయిదారుఅక్షరాలు మాత్రమే కలదట.

బొంబాయి పర్సనల్ ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్ శ్రీ ఒ. ఎ. కురువిల్లా కడచిన మూడురోజులుగా జరిపిన దాడులగురించి నేడిక్కడ విలేకరులకు చెప్పారు.

ఇదివరకే ఆదివారపు పత్రికలలో ప్రచురితమైన జీవిత విధానం, జరిపిన పర్యటనలు, వారి ఇష్టమైన తమ లెక్కలలో ప్రకటించిన మొత్తం కంటె ఆదాయం అధికంగానే వున్నట్లు విదితమైందని శ్రీ కురువిల్లా తెలియజేశారు.

ఎవరి ఇళ్ళపై దాడులు జరిగినదీ వారిపేరు ప్రకటించడానికి ఆయన నిరాకరించారు. అయితే వారందరు వారి వారి రంగాలలో చాలా గొప్ప పేరు సంపాదించినవారేనని అన్నారు.

"పత్రికలన్నింటిని పరిశీలించి లేదా పన్నులు ఎగనేసిన నేరానికి పాల్పడినవారని ప్రచురణవేరకు, లేదా ఆదాయం దాచివుంచారని ప్రచురణవేరకు వారిపేరు బయట పెట్ట

వర్గీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

పార్వతీపురం మునిసిపాలిటీ

పార్వతీపురం బస్టాండు రోడు కాడ రోడ్డుగా వేయుటకు సీలువేసిన టెండరు తే 20.5.1972 దీ సాయంత్రం 4 గంటల లోగా కోరబడుచున్నవి. పదరు టెండర్లు అదే రోజున సాయంత్రం 4.05 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరవబడును. టెండరు ఫారములు మునిసిపల్ ఆఫీసులో తే 19.5.72 దీ లోగా రు. 200 లు చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

కమిషనరు,
పార్వతీపురం మునిసిపాలిటీ.

టెండరు నోటీసు

వంతరావూరు పంచాయతి

Roc. No. 28/72 Dt. 4-5-72

ప్రకాశం జిల్లా చీరాల తాలూకా. వంతరావూరు పంచాయతీలో ఈ క్రింది వివరించియున్న పని చేయుటకు, సీలువేసిన టెండరు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది 15-5-72 సాయంత్రం 4 గంటలవరకు ఈ క్రింది వంతకము చేయుటకు సిద్ధమైన వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని తీసికొనబడి అదేరోజు గం॥ 4.30లకు తెరువబడును. టెండరు వరతులు, ఇతర వివరములు పంచాయతీ ఆఫీసు పని చేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

వెంకన్న చెరువు పదమర భాగము త్రవ్వకము.

ఎస్టిమేటు విలువ రు. 4900/-
తరావతకు రు. 245/-

(సం) ఎం. డి. ఉస్మాన్ ఖాన్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
వంతరావూరు.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, తెనాలితాలూకా అనంతవరం గ్రామ పంచాయతీలో ఈ క్రింది పామాయిలు, పన్ను చేయుటకు, మరియు ఈ క్రింద పేర్కొనబడిన పనులు చేయుటకు గాను. ది 15-5-72 వ తేదీ ఉదయము 11 గంటలకు సీలు టెండర్లు సదరు పంచాయితీ కార్యనిర్వహణాధికారిచే దాఖలు చేసుకొనబడును. దాఖలైన టెండర్లు అదేరోజు ఉదయము 12 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ప్రతి టెండరులోను డిపాజిట్లు తప్పక చెల్లించవలెను. ఇతర వివరములు ఆఫీసు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. 1972-73 సంవత్సరపు ట్యూబ్‌వెల్స్ పేరు పాడ్సు సప్లయి చేయుట.
డిపాజిట్ రు. 65/-
2 అధ్యక్ష చెరువుకు మట్టివని పనకు చెరువు పులాబీ మరమత్తు చేయుట.
ఎస్టిమేటు: 4800/-
డిపాజిట్: 240/-

(సం) యస్. రంగారావు, B.A.
కార్యనిర్వహణాధికారి.

భూముల బదలాయింపు నిషేధం

"కోర్టులు అడ్డుకుంటే ప్రత్యామ్నాయ చర్యలు"

విజయవాడ బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 6—

భూముల బదిలీల నివారణ ఆర్డినెన్స్‌పై ఎవ్వరూ హైకోర్టులో కాని, సుప్రీంకోర్టులో కాని దావాలువేస్తే అడ్డు తగిలితే ప్రభుత్వం అందుకు ప్రత్యామ్నాయ చర్యలు గైకొనడానికి సిద్ధంగా వున్నదని నేటి సాయంత్రం ఇక్కడి గాంధీజీ మునిసిపల్ హైస్కూలు అవరణలో జరిగిన సన్మాన సభలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పేర్కొన్నారు.

నేడు అమలుచేసిన ఆర్డినెన్సు 15 సంవత్సరాల క్రితం జరిగివుండవలసివుందని అన్నారు. లోగడ వ్యక్తి ప్రాతిపదికన కానం జరిగినా అది చిన్న రైతులకు లాభకరంగా పరిణమించలేదని అన్నారు.

ఈ నెల రెండవ తేదీన ప్రకటించిన ఆర్డినెన్సు ఎప్పటికాలం వుండేదికాదని భూములను అన్యాక్రాంతం చేయకుండా వుండేందుకే ఆర్డినెన్సును ప్రకటించామని త్వరలో కానం కొనాలని అంతవరకు ఓపికపట్టాలని అన్నారు. ప్రణాళికా సంఘంతోను, అఖిలభారత కాంగ్రెస్ సంఘం సలహాలు తీసుకొని, గరిష్ట పరిమితి పది ఎకరాలా లేక 18 ఎకరాలా వుండాలా అనే విషయం తెల్పగలమని నష్టపరిహారం ఇవ్వడమా, లేదా అనే విషయాన్ని కూడ తేల్చడం జరగగలదని ఆయన పేర్కొన్నారు.

పట్టణ ఆస్తుల గరిష్ఠ పరిమితి విషయం ప్రస్తావించి భూములపై పరిమితి విధించి నప్పుడు పట్టణ ఆస్తులపై కూడా తగు చర్యగైకొనవలసివున్నదనియు తేలకొక్కటి వ్యక్తికి అనేక రాష్ట్రాలలో ఆస్తిపాస్తులు వుండవచ్చునని అందువలన మన రాష్ట్రంలో అమలుజరిపినంత మాత్రాన ప్రయోజనం వుండదని అందువల్ల ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టవలసి వున్నదని, ఆ కార్యక్రమాన్ని అమలుపరచడానికి ఒక నిర్ణీత కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

గత నాలుగు రోజులుగా కొంతమంది భూస్వాములు ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకొంటుందనే దుష్ప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు. ఆ ప్రచారం నిజం కాదని, చిన్న కమతాలు కలవారికి ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం చేయడానికి ప్రధాని కృషి చేస్తున్నారని ఆయన వివరించారు

చిన్న కమతాల ద్వారా ఉత్పత్తి పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు అనువైన యంత్ర పరికరాలను కూడా ఉత్పత్తి చేయించి ఉత్పత్తి పెంపొందేందుకు ప్రభుత్వం కృషిచేయగలదని అన్నారు ఈ ఆర్డినెన్సుతో పెద్ద రైతులకు చిన్న రైతులు తలవంచనవసరం వుండదని

టూసంస్కరణలకు వ్యతిరేకత వున్నా దాన్ని అమలుచేసి తీరతామని ముఖ్యమంత్రి వివరించారు.

ఆంధ్రప్రదేశ్ మెకతబడిన మహాసభల సందర్భంలో గాంధీజీ మునిసిపల్ హైస్కూలులో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును సన్మానించడానికి సభను ఏర్పాటు చేశారు.

ఆహ్వానసంఘం తరపున శ్రీ చదలవాడ వెంకట్రావు స్వాగతం చెప్పి సన్మానపత్రం సమర్పించారు.

సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష కమిటి ప్రెసిడెంట్ శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చక్రపాణి, శాసనసభ సభ్యులు శ్రీ దమ్మాలపాటి రామారావు, శ్రీ అలీఖాన్ సభ్యులు ముఖ్యమంత్రి కార్యదీక్షను వేనోళ్ళతో వివరిస్తూ ప్రసంగించారు.

నాప్‌డిస్‌పై అమెరికా బాంబులు

హనోయ్ అధికార వర్గాలు ప్రకటన

హనోయ్ మే 6— హనోయ్‌కు దక్షిణంగా 60 కిలోమీటర్ల దూరంలోవున్న నామ్‌డిన్ పట్టణంపై అమెరికా విమానాలు నేడు బాంబులు వేసినట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.

ఆ దాడులవల్ల పౌరులు చనిపోయారని, పాఠశాలపైన, ఫ్యాక్టరీపైనా, నివాస ప్రాంతాలపైన బాంబులు వేసినట్లు తొలి వార్తలను బట్టి తెలుస్తున్నది.

హైఫాంగ్ పట్టణంలో కూడా విమాన దాడి ప్రమాద హెచ్చరిక చేశారు.

శాసన సభ్యుడు శ్రీ ఎం. కొండలరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 8— సర్పంచి నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు పంచాయతీ ఎన్నికలు వేరుగా జరపాలని ప్రభుత్వాన్ని కోరుతూ, శాసనసభ్యుడు శ్రీ ఎం. కొండలరెడ్డి ఒక ప్రకటన చేశారు.

వీలయినంత త్వరలో ఈ నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామిక సంబంధాలపై కేంద్ర ప్రభుత్వం బిల్లు

మూడు జాతీయ ట్రేడ్ యూనియన్ల మధ్య చర్చలు విఫలమైనదృష్ట్యా కార్మికశాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 6—

పారిశ్రామిక వివాదాల గురించి కార్మికులకు, మేనేజిమెంట్లకు మధ్య సంబంధాల గురించి నేడు మూడు ప్రధాన జాతీయ ట్రేడ్ యూనియన్లు ఒక ఏకాభిప్రాయానికి రావడంలో విఫలమైనాయి. ఫలితంగా ప్రభుత్వం తానుగానే పారిశ్రామిక సంబంధాల వివాదం గురించి ఒక బిల్లు ప్రతిపాదించాలని నిర్ణయించినట్టు కార్మిక మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ఐ.ఎన్.టి.యు.సి. ఎ.ఐ.టి.యు.సి. హింద్ మజ్దూర్ సభల ప్రతినిధుల మధ్య నే డిక్కడ మూడు గంటలసేపు చర్చలు జరిగిన తదుపరి కార్మిక మంత్రిత్వ శాఖపై ప్రకటన విడుదల చేసింది.

"మూడు పక్షాలమధ్య ఏకాభిప్రాయం కుదరనందున, ఇంతకుముందు కుదిరిన పరిమితి ఒప్పందం ఆధారంగా ప్రభుత్వం బిల్లు ప్రతిపాదించనున్నది" అని కార్మిక శాఖ ప్రకటించింది.

"కొన్ని వర్గాలలో ఇప్పటికే కొంత అసహనం ప్రబలియుంది. పారిశ్రామిక సంబంధాలకు చెందిన ముఖ్యమైన సమస్యలపై చిన్న యూనియన్లు ఇప్పటికే అసహనంగా వాయిదా పడుతున్నాయి" అని మంత్రి శ్రీ భాటేల్కర్ ప్రకటించారు.

అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి ఇంతవరకు ఈ సమస్య జరిగిన విపరీత దర్పణం, అభిప్రాయాల దృష్ట్యా ప్రభుత్వం తరపున బిల్లు ప్రవేశపెట్టనున్నదని ప్రకటనలో వుంది.

వేటి తర్పణం విపరీతమవడానికి కారణం ఐ.ఎన్.టి.యు.సి. యేతర ఎ.ఐ.టి.యు.సి. హింద్ మజ్దూర్ సభ ఈ రెండే కారకాలని ఐ.ఎన్.టి.యు.సి. పరస్పరం అనుకుంటున్నాయి.

విభిన్న దృక్పథాలు ట్రేడ్ యూనియన్లకు ప్రాతినిధ్యం యిచ్చి కార్మికుల ప్రయోజనాలను ముందుకు తీసుకుపోవడానికి అనుమతిస్తాయా లేదా ఇతర సంస్థలపై ఐ.ఎన్.టి.యు.సి. బాధలను దిద్దుతున్న పాత ధోరణిని కొనసాగించడమా అన్నది తేల్చుకోవలసింది ప్రభుత్వమా, కాంగ్రెస్ నాయకత్వమాని ఎ.ఐ.టి.యు.సి. నాయకుడు శ్రీ డాంగే అన్నారు.

కేంద్రం ఆదేశానుసారం వస్త్రోత్పత్తికి రక్షణ

చేనేత వస్త్ర ప్రదర్శన సభలో ముఖ్యమంత్రి హామీ

విజయవాడ, మే 6— వస్త్రోత్పత్తి రంగంలోనేకాక ఉత్పత్తికి సంబంధించిన ప్రతి రంగంలోను పెద్ద చిన్న మధ్యతరహా పరిశ్రమలు కూడా పోటీ కనిపిస్తున్నదని నేటి సాయంత్రం ఇక్కడ జరుగుతున్న 18వ అఖిల భారత చేనేత వారోత్సవాల చేనేత వస్త్రప్రదర్శన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

జనతా ప్రాతినిధిక పై ఉద్యోగవర్గాలు కల్పించడం ఒక ప్రహసనమయిన సమస్యగా పరిణమిస్తోందని అన్నారు. ఇతర దేశాలలో జరిగే వస్తువులను కాపీకొడితే ప్రయోజనం లేదని, వాస్తవ విషయాలను గమనించి, స్థానిక పరిస్థితులను సమన్వయ పరచుకొని సమస్యలను పరిష్కరిస్తూ పని చేయాలని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఏమాత్రం అవకాశం వచ్చినా చేనేత పరిశ్రమకరణ కల్పించడానికి కాయ కృషి చేయగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

సమావేశానికి రాష్ట్ర చేనేత కాంగ్రెస్ నాయకుడు శ్రీ ప్రగడ కొటయ్య అధ్యక్షత వహిస్తూ, చేనేత పరిశ్రమకు ప్రభుత్వ సహకారం లేకపోయినా మహిళలు వృత్తిని ప్రోత్సహిస్తున్నందుకు అభినందించారు.

చేనేత పరిశ్రమకు తక్కువబడ్డమైన రక్షణ ఇచ్చే విషయాన్ని జాతీయాభివృద్ధి మండలికి ఒప్పించాలని ముఖ్యమంత్రికి శ్రీ కోటయ్య విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర చేనేత సహకార సంఘం రిమిటెడ్ అధ్యక్షులు శ్రీ తిరువీధుల రామకృష్ణయ్య స్వాగతోపన్యాసం చేశారు.

రాష్ట్రం పేరు మార్పుకు మైసూర్ మంత్రివర్గం నిర్ణయం

బెంగుళూరు, మే 7— రాష్ట్రం పేరు మార్చాలని మంత్రివర్గం నిర్ణయించినట్టు మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్సు మీడియా ఇక్కడ ప్రకటించారు.

మంత్రివర్గం సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జూన్ రెండవ వారంలో శాసనసభ సమావేశమైనప్పుడు ఈ విషయంలో బిల్లు ఆమోదింపబడగలదని అన్నారు.

విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, కొత్త పేరు ఇంకా నిర్ణయం కాలేదని అన్నారు.

అభిజ్ఞవర్గాల వర్తమానం ప్రకారం కర్నాటక, కన్నడనాడులలో ఏదో ఒక పేరు నిర్ణయించవచ్చునని తెలుస్తున్నది.

హైదరాబాద్‌లోని ఆల్విన్స్ సంస్థ ప్రగతి

హైదరాబాద్, మే 7— హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్సువారు నిర్మించిన నూరవ సెమి ఆటోమాటిక్ డబుల్ బెడ్ కమ్మును రోడు రవాణా సంస్థ చైర్మన్ శ్రీ కమాలుద్దీన్ ఈ ఉదయం ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కె. రావు హాజరయ్యారు.

ఆల్విన్ మెటల్ వర్క్సువారు ఇంతవరకు 6 500 బస్సు బాడీలను నిర్మించి మహారాష్ట్ర మైసూరు, ఎస్వీమలెంగారీ, ఢిల్లీ, పంజాబ్, కేరళ, అస్సాం తీహార్ మధ్యప్రదేశ్‌లలో వున్న రాష్ట్రీయ రోడ్డురవాణా సంస్థలకు అందజేయడం జరిగింది.

దేశంలోనేకాక ఇరాన్, సిలోన్‌లకు కూడా వారు నిర్మించిన బస్సు బాడీలను ఎగుమతి చేయడం జరిగింది.

బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద, మితవాద శక్తుల కుట్ర

ఇండియా-రష్యాలతో మైత్రిని దెబ్బతీయ జూస్తున్నవారికి రహమాన్ హెచ్చరిక

ఢాకా, మే 6—

ఇండియా, రష్యాలతో బంగ్లాదేశ్ మైత్రిని దెబ్బతీసేందుకు బంగ్లాలోని ఉగ్రవాద విప్లవ శక్తులు, అభివృద్ధి నిరోధకులు కుట్ర పన్నుతున్నారని ప్రధాని ముజిబుర్ రహమాన్ నేడు హెచ్చరించారు.

ఢాకా యూనివర్శిటీ క్రీడాస్థలివద్ద ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీ రహమాన్ పై విషయం వెల్లడించారు.

విమానోద్యమంలో ఇండియా-రష్యాలు బంగ్లాదేశ్‌కు పనిమైన సహాయం అందజేశాయని శ్రీ రహమాన్ అన్నారు.

"అవసరానికి అదుకొన్న విశ్వసనీయ మిత్రదేశాలు ఇవి. మనం ఈ విషయం మరువకూడదు" అన్నారు.

కాని "సామ్రాజ్యవాదులు"తో మిలాఖత్ అయిన మితవాదశక్తులు, ఉగ్రవాద విప్లవ శక్తులు మన వ్యవస్థయోజనాలను పాడుచేయజూస్తున్నాయని ఆయన అన్నారు.

అయితే వీరి కుట్రలను సహించబోమని, అవసరమైతే వీరిని అణచేందుకు "మరొక ఉద్యమం" నిర్వహించగలనని శ్రీ రహమాన్ అన్నారు.

కొయ్యలగూడెం, మే 7— ఆంధ్రప్రదేశ్‌లోని ఎనమండుగురు యాదవ శాసన సభ్యులకు, రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎ. చక్రపాణి యాదవ్‌కు 16వ తేదీన కాడేవల్లిగూడెంలోను, 17వ తేదీన రాజమండ్రిలోను, 18వ తేదీన విశాఖపట్నం యలమంచిలిలోను సన్మానాలు జరుగుతాయని రాష్ట్ర సంఘం అధ్యక్షులు చాకలి శాసనకి వెంకటరత్నం యాదవ్ తెలియచేశారు.

రాశిఫలం

8-5-1972 సోమవారం

1894 శక ప్లవ శాఖ 18

రాహుకాలం. ఉ. 7.30 ల 9.00 యమగండం: వ. 10.30 ల 12.00, ఉ. 3.00 ల 4.30. దుర్ముహూర్తం: వ 12.49 ల 1.20, పు. దు. మ. 3.04 ల 3.53. తిథి: దశమి రా. 2.39, శతభిష పా. 6.19 వ రా 12.20 ల 1.50.

వివాహ సమస్యలకు, ప్రయాణాలకు బోకర సేవకు, రామకారణములకు, విద్యాభ్యాసాలకు, వస్త్ర సంగ్రహ మార్పులకు, విమాన ప్రయాణాలకు జలయంత్ర విద్యాణాలకు, పశుక్రయవిక్రయాలకు శుభం. గాలిలో బల్లదినం వుంటుంది. ధరలు మాంద్యం.

ఉదయం అన్నించినవారు అపమృత్యులు, ఉపాధులు, పరిశ్రమల వలన ధన సంపాదన చేసేవారు అవుతారు.

మేషరాశి కుటుంబంలో శాంతిసౌఖ్యం హెచ్చు. ప్రతి పనియందు విజయం. ధనదాయం హెచ్చు ప్రయాణాలు సౌకర్యం, వృత్తిలో అధికారుల ఆదరణ, ఆస్తిసంబంధమైన సమస్యలకు సుముఖత. విద్యలో ప్రోత్సాహం.

వృషభం: సామాన్యకాలం. కొన్ని పనులలో విజయం కొద్దిగా కనపడుతుంది కుటుంబ సుఖం. ఆర్థిక సౌకర్యం. ప్రయాణంలో కార్యసిద్ధి. వృత్తిలో లాభం, భాగస్తులలో పక్షపాతి హెచ్చుగా కనపడు.

మిథునం: ఆర్థిక సౌకర్యం హెచ్చు పెట్టుబడుల వలన సుఖం. ప్రయాణంలో సౌకర్యం, ఆస్తి సంబంధమైన సమస్యలకు సుముఖత. విద్యలో ప్రోత్సాహం.

కటకం: దైవిక కార్యాలలో సుఖం. ప్రధాన సమస్యను వాయిదావేయండి. అప్పులు, ఆకస్మిక వార్తలు మనశ్శాంతిని చెడుపుతాయి. ఆర్థిక చిక్కులు.

సింహం: ఏ పనిని యత్నించినను కొంతలాభం కనపడును ఆర్థికలాభం కుటుంబంలో శాంతి. సౌఖ్యం. ఆస్తి సంబంధమైన దస్తావేజు. వృత్తిలో సౌకర్యం.

కన్య: మీ ప్రయత్నాలు ఫలిస్తాయి కుటుంబంలో శాంతి హెచ్చు. ప్రయాణం సౌకర్యం. స్త్రీలకు సౌఖ్యం. వృత్తిలో, ఉద్యోగంలో నూతన యత్నాలు.

తుల: వృత్తిలో సౌకర్యం హెచ్చు. ఉద్యోగస్థులకు సుఖప్రదమైన కాలం, వ్యాపారస్థులతో పక్షపాతి, ప్రయాణంలో లాభం. దుర్వార్తలు, కలిగి గా మాట్లాడరాదు.

వృశ్చికం: ప్రయాణంలో సౌకర్యం, ఉద్యోగస్థులకు సూచనలకాలం. భాగస్థులతో పక్షపాతి అప్పులు పెరుగుతాయి. మిశ్రమ కాలం.

ధనుస్సు: అనిశ్చిత స్థితి హెచ్చు. ప్రతి పనిని యత్నించవచ్చు. కుటుంబంలో సుఖం ప్రయాణంలో సౌకర్యం. స్త్రీకు లైసన్ లాటరీలు యత్నించడం. వృత్తిలో నూతనావకాశాలు.

మకరం: అప్పులు పెరుగుతాయి. మానసిక అశాంతి. విద్యలో, ఆస్తి వివాదాలలో విజయం. ఆర్థిక లాభం. వృత్తిలో సౌఖ్యం.

కుంభం: సామాన్యమైన కాలం, కొన్ని పనులలో మాత్రం విజయం వుంటవచ్చు. దైవిక కార్యాలు యత్నించడం సుఖం. విద్యారంగంలో ప్రోత్సాహం.

మీనం: అనవసర వాస్తవ్యవ్యయం, అప్పులు పెరుగుతాయి ఆరోగ్యంలో మార్పులు. దైవిక కార్యాలకు యత్నించడం సుఖం.

—చల్లా నారాయణ

10 వేల మంది టీచర్ల సమ్మె

పంజాబ్‌లో

చండీగఢ్, మే 6— ఉపాధ్యాయులపై నిన్న ఇక్కడి పోలీసులు లాఠీచార్జి జరిపినందుకు నిరసనగా నేడు పంజాబ్‌లోని రెండు గ్రామాలు పాఠశాలలకు చెందిన సుమారు పది వేలమంది ఉపాధ్యాయులు ఒక రోజు సమ్మె చేశారు.

ఉపాధ్యాయుల సంఘ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, సమ్మె హింసాత్మకం, శాంతియుతంగాను జరిగేట్లు చేస్తామని, రాష్ట్రంలోని ప్రజలకు వాళ్ళకు సానుభూతి నేడు మూసివేశారు.

ఉపాధ్యాయులపై జరిపిన లాఠీచార్జీపై న్యాయ విచారణ జరపాలని కోరుతూ సభలు ఏర్పాటుచేయడం జరిగినట్టు జిల్లాలనుంచి ఇక్కడకు వార్తలు అందాయి.

రాష్ట్రానికి చెందిన మీ సైనికులకు నగరబహుమతులు నిరవధికంగా ధరణ

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 7— యుద్ధంలో మరణించిన జవాన్ల కుటుంబాలకు, వికలాంగులైన జవానులకు హైదరాబాద్ జిల్లాలోని వికారాబాద్‌లో వంద ఎకరాల మాగాణి భూమిని ముఖ్యమంత్రి కేటాయించినట్టు నిన్న ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవానులు, వారి స్వగ్రామం గాని, మరెక్కడైనాగాని వ్యవసాయ భూములు ఇచ్చేందుకు ప్రభుత్వం నిశ్చయించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రానికి చెందిన వీర జవాన్లకు నగదు బహుమతులు ఇచ్చేందుకుకూడా ప్రభుత్వం నిశ్చయించింది.

పరమవీర చక్ర పొందిన జవానుకు 15 వేలు, మహావీర చక్రపొందిన జవాన్లకు 10 వేలు, వీరచక్ర పొందిన జవాన్లకు అయిదువేలు ఇచ్చేందుకు నిశ్చయించడం జరిగింది.

వీటితోపాటు విద్యా, తదితర సౌకర్యాలు కూడా జవాన్ కుటుంబాలకు కల్పించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

30 వేల విలువగల వజ్రాలు వైఢూర్యాల జప్తు

మద్రాసు, మే 7— క్రితంటి బుధవారం రాత్రి సింగపూరునుంచి ఇక్కడికి వచ్చిన ఒక స్త్రీ నుంచి విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు దాదాపు 30 వేల రూపాయల విలువగల వజ్రాలను, ఇలాగే అభరణాలను స్వాధీనం చేసికొన్నారు

కేరళ భూసంస్కరణల చట్టంపై శ్రీ గోపాలన్ ప్రకటన

కొచ్చిన్, మే 6— కేరళ భూసంస్కరణల చట్టాన్ని రాజ్యాంగంలోని 9 వ షెడ్యూలులో వారం రోజులలోపల చేర్చిడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైతే, తాను పార్లమెంటులో పల్ చేరవధికంగా "ధరణ" ప్రారంభిస్తానని లోక్‌సభలో వి కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ ప్రకటించారు.

ఇక్కడి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఈ విషయంలో ప్రభుత్వం లోగడ ఇచ్చిన హామీనుంచి వెనక్కు తగ్గుతున్నదని ఆయన ఆరోపించారు.

సోమవారంనాడు తాను ప్రధానిని, లోక్‌సభ స్పీకర్‌ను కలుసుకొంటానని, ఈ విషయంపై ప్రభుత్వానికి సమర్పించడానికి ఒక మెమొరాండం పై వీలైనంమంది పార్లమెంటు సభ్యుల సంతకాలు చేకరించడానికి ప్రయత్నిస్తున్నానని శ్రీ గోపాలన్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొత్త న్యాయమూర్తులు

న్యూఢిల్లీ, మే 6— అడిషనల్ జడ్జీలు శ్రీ అప్పలరాజు వెంకట కృష్ణారావు, శ్రీ క్యాకా అప్పారావు ముగ్గురినీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించినట్లు నేడు అధికారికంగా ప్రకటించారు.

శ్రీ గొల్లపూడి వెంకట్రావు కాత్రి శ్రీ పాలెం చెన్నకేశవ రెడ్డి శ్రీ వేమూరి మాదివరావు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడిషనల్ జడ్జీలుగా నియమితులయ్యారు. వారు పదవీస్వీకారం చేసిన తేదీనుంచి రెండేళ్ళు అధికారంలో వుంటారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ:

సూపరింటెండింగు ఇంజనీరు, విశాఖపట్నం సర్కిల్

సివిల్ టెండరు నోటీసు

నెం. 31109-E1-72

ఈ క్రింద తెలుపబడిన పనులకు సీలువేసిన టెండర్లు క్లాసు I, II & III రిజిస్టరైన కాంట్రాక్టర్లవద్ద నుండి, పేరు పొందిన పనులవద్ద నుండియు విశాఖపట్నం సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ & బి) విశాఖపట్నం వారిచే 8-6-72 తేదీ మధ్యాహ్నము గం॥ 3.00 వరకు తీసుకొనబడును మరియు అదేరోజు మధ్యాహ్నము గం॥ 3.30 కు టెండర్లు తెరువబడును.

పనుల నెంబరు	పని పేరు	ధరావతు సొమ్ము	ఎగిక్యూటివ్ ఇంజనీరు ఆర్ & బి	టెండర్లు కరిగు పేర్పు టాక్సుతో సహా	పనిపూర్తి చేయు కాలము
1.	గర్వాడి-చర్చిము రోడ్డుకు కి.మీ. 0.00 నుండి కి.మీ. 8.00 వరకు ఇంప్రూవ్‌మెంటు పని.	రూ. 8,750/-	శ్రీకాకుళం డివిజన్, శ్రీకాకుళం	రూ. 72-10	12 మాసములు
2.	-డిటో- కి.మీ. 8.00 నుండి 16.00 వరకు ఇంప్రూవ్‌మెంటు పని.	8,750/-	-డిటో-	72-10	12 మాసములు

టెండరు పారములు కొరకు దరఖాస్తు సూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు. డి. (ఆర్ & బి) విశాఖపట్నం సర్కిల్ విశాఖపట్నం వారికి టెండరు పారము కరీదు "III అదర్ రెమిటెన్సెస్" హెడ్ క్రింద ఎగిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) శ్రీకాకుళము వారి ఖాతాకు చెల్లించి చలానాతో మరియు కాంట్రాక్టర్లుగా రిజిస్టర్ అయినట్లు ధృవపరచు పత్రముయొక్క నకలుతో జతపరచి 26.5.72 సాయంకాలం 5 గంటలలోపు పంపవలయును.

టెండరు పారములు 31.5.72 నుండి 3.6.72 వరకు పై సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో ఇవ్వబడును. టెండరు పారముల కరీదు ఎట్టి పరిస్థితులలో ను వాపసు ఇవ్వబడదు.

ఏ ఒక్క టెండరు లేక అన్ని టెండర్లు ఏ కారణము తెలుపకయే తిరస్కరించుటకు సూపరింటెండింగు ఇంజనీరువారు అధికారము కలిగియున్నారు.

సూపరింటెండింగు ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి. సర్కిల్,
విశాఖపట్నము.

'నిర్ణీతవ్యవధిలో గ్రామీణ గృహనిర్మాణ సమస్యలకు పరిష్కారం అవసరం'

-ఊటీగోష్ఠిలో మంత్రి సుబ్రహ్మణ్యం ఉద్ఘాటన

ఉదకమండలం, మే 6—

మన ప్రణాళికా వ్యవస్థకు, పాలనా సామర్థ్యానికి పెద్ద సవాలుగా పరిణమించిన గ్రామీణ, పట్టణ గృహ నిర్మాణ సమస్యలను పరిష్కరించడానికి నిర్దిష్టమైన వ్యవధిలోగా లక్ష్యం సాధించే కార్యక్రమం అవసరమని ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నే డిక్కడ ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథక రచన, వనరుల సేకరణ స్థాయిలో సంయుక్తంగా నిర్వహించాలని, ఇది ప్రజలలో దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి మనం తలపెట్టిన పథకాలలో భాగం కావాలని అన్నారు.

"జాతీయాభివృద్ధి కార్యక్రమంలో గృహ నిర్మాణాల విషయమై ఆర్థిక వ్యవస్థ స్వరూప స్వభావాలు" అన్న అంశంపై జరుగుతున్న గోష్ఠికి ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రణాళికాశాఖ మంత్రి అలా అన్నారు.

గృహ నిర్మాణాలకు అవసరపు వనరుల సమీకరణకంటె మరింత ముఖ్యమైనది ఈ గృహాలు ఎక్కడ నిర్మించబడింది, అని ఎవరికోసం నిర్మించబడింది, వాటి నిర్మాణం ఎలా జరిగింది ముఖ్యమని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

తంతి-తపాల శాఖ కావలెను

హైదరాబాద్ సెరిపోను జిలాలో 18 మంది సెరిపోను ఇన్‌స్పెక్టర్లు (షె.కు.2; షె తె.2; ఎక్స్ సర్వీసుమెన్-1 మరియు ఓ.బి.సి.8) లగిన షెడ్యూల్డు తెగల అభ్యర్థులు చదివుకున్నట్లో వారికి రిజర్వు చేసిన రెండు ఉద్యోగములు షెడ్యూలు కులమువారు పొందుటకు అర్హులయ్యేలా పరిశీలించబడును.

డిపాజిట్సు రు. 150-5-100-8-240. EB-8-280-10-300 అర్హత అనుమతించబడు మామూలు అలవెన్సులు, వయస్సు: 1.7.72 నాటికి 18 మరియు 24 సంవత్సరముల మధ్య. షెడ్యూల్డు కులములు/తెగలు అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 5 సంలు సడలింపబడును. ఎక్స్ సర్వీస్‌మెన్‌లు 3 సంవత్సరముల మించి వారి మిలటరీ సర్వీసు కాలపరిమితికి సడలింపబడును.

కనీస విద్యార్హతలు (ఎ) పిజిక్స్ మరియు లెక్కలు లో ఇంటర్మీడియెట్ సైన్సు లేదా సమానమైనది పాసై వుండాలి లేదా (బి) పిజిక్స్ మరియు లెక్కలు సబ్జెక్టులను కలిపి మూడు సంవత్సరముల డిగ్రీ కోర్సుయొక్క మొదటి సంవత్సరము విజయవంతముగా పూర్తిచేసి వుండాలి లేదా (సి) కేంద్ర ప్రభుత్వమోచే గుర్తించబడిన ఇంజనీరింగ్‌లో డిప్లొమా పొందివుండాలి. లేదా (డి) పిజిక్స్ మరియు లెక్కలు సబ్జెక్టులుగా కలిగి సి

వినుకొండకు శాశ్వత నీటి సరఫరా పథకం

అమలుకు మంత్రి జయప్రద హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) వినుకొండ, మే 7—

తక్షణ నీటి ఎద్దడి లోనవుతున్న గుంటూరు జిల్లా వినుకొండలో సమస్యను పరిష్కరించడానికి మంజూరయి వున్న శాశ్వత మంచి నీటి సరఫరా పథకాన్ని వెంటనే అమలు జరిపించగలమని రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీమతి భవనం జయప్రద ఇక్కడ ప్రజలకు హామీ ఇచ్చారు.

మంత్రిణి శ్రీమతి భవనం జయప్రద ఇటీవల ఇక్కడకు వచ్చిన సందర్భంగా పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యాన ఆమెకు ఘనస్వాగతం జరిగింది. పాత బస్సుస్టాండులో జరిగిన పెద్ద బహిరంగ సభకు వినుకొండ పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ కంభం ఆదిశేషయ్య అధ్యక్షత వహించారు. మంత్రిణి పట్టణ కాంగ్రెసువారు వినతి పత్రాన్ని సమర్పించారు.

మంత్రి శ్రీమతి జయప్రద తమ ప్రసంగంలో వినుకొండలో విద్యుత్ సబ్‌స్టేషనుకు సభకం ఇదివరకే మంజూరు అయినదని, నిర్మాణ కార్యక్రమం అమలు జరుగుతున్నదని, హాస్పిటల్‌కు ఎస్టిమేట్లు కూడా తయారయాయని తెలిపారు.

శ్రీ భవనం వెంకటరామిరెడ్డి కూడా ప్రసంగించిన పిదప పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అనుముల వెంకటేశ్వర్లు వందన సమర్పణతో సభ ముగిసినది.

రోడ్లు, కట్టడాల శాఖ మంత్రి శ్రీ జి. గున్నాతరావు మొన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మార్కెటింగ్ సొసైటీ సోడా కీపర్‌ను, వర్తకుని అరెస్టు చేసి, తర్వాత బెయిల్ పై విడుదల చేసినట్టు తెలియజేశారు.

నలొండ జిల్లా కలెక్టరు చేసిన కేటాయింపు ప్రాతిపదికపై భువనగిరి కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ సభ్యులు ఎస్. పి. ఐ. నుంచి ఈ నెల మొదటి తేదీన 883 బస్తాల ముడి బియ్యాన్ని తీసుకున్నదని అక్కడినుంచి పరాపరి బియ్యం వ్యాపారికి అబియ్యాన్ని తరలించడం జరిగిందని శ్రీ గున్నాతరావు వివరించారు. బియ్యం వ్యాపారి దుకాణాలలో దిగుమతి అయిన వెంటనే విజిలెన్సు అధికారులు షాప్‌పై దాడిజరిపి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

883 బస్తాల బియ్యాన్ని క్వింటాల్ 116 రూపాయల చొప్పున కోపరేటివ్ సొసైటి స్టోరుకీపర్ క్యామరెడ్డి నుంచి కొన్నట్టు ఇందుకుగాను ఎప్రిల్ 29వ తేదీన 16 వేల రూపాయలు అడ్వాన్సుకూడా చెల్లించినట్టు వ్యాపారి తెలియజేశారని గున్నాతరావు వివరించారు.

భక్త రామదాసు స్మారక గ్రంథాలయం ప్రారంభోత్సవం

నేలకొండపల్లిలో మంత్రి శ్రీ హయగ్రీవాచారిచే

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, మే 7— ఖమ్మం సమితికి చెందిన నేలకొండపల్లి గ్రామంలో ఏర్పాటైన భక్త రామదాసు (కంచర్ల గోపన్న) స్మారక గ్రంథాలయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి గత నెల 24న ప్రారంభోత్సవం చేశారు. ఆయన భక్తరామదాసు చిత్రపటమును కూడా ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు ఖమ్మం జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆర్. భువన సుందరరెడ్డి అధ్యక్షత వహించారు.

గ్రామ పంచాయతీసర్పంచ్ శ్రీ పి. సత్య నారాయణరావు మంత్రి శ్రీ హయగ్రీవాచారికి స్వాగతం చెప్పి ఆయనకు మెమొరాండం సమర్పించారు.

మంత్రికి జూనియర్ కాలేజి దేవస్థానం ట్రస్టీల కమిటీ, గృహ నిర్మాణసంస్థ భక్త రామదాసు గ్రంథాలయం కమిటి, అర్య వైశ్య సంఘం, పాలేరు ప్రాజెక్టు ఆయకట్టు, దార్ల సంఘాల తరపున స్వాగతపత్రాలను సమర్పించారు.

సభ. మంత్రి శ్రీ హయగ్రీవాచారి ప్రసంగిస్తూ నలొండపల్లి గ్రామం ప్రాముఖ్యాన్ని వివరించి, ఇది చరిత్ర ప్రసిద్ధి చెందిన గ్రామమని అన్నారు. ఈ గ్రామాన్ని ఒక ముఖ్యమైన యాత్రా కేంద్రంగా రూపొందించడానికి కృషి జరుగుతుందని అన్నారు. నేలకొండపల్లి గ్రామంలో భక్త రామదాసు (కంచర్ల గోపన్న) జన్మించారన్నారు.

భక్త రామదాసు (గోపన్న) ఆచరించిన కీర్తి ప్రతిష్ఠలను ఆయన ప్రతిభా విశేషాలను ప్రస్తావించి ఆయన కు వివాహం ఆర్యించారు. శ్రీ పి. సత్యనారాయణరావు వందనసమర్పణ చేశారు.

నిజామాబాదు జిల్లా వర్ణిగ్రామంలో మద్రాసు ఫెర్టిలైజర్స్ వారి ఎరువులను రాష్ట్రమంత్రి శ్రీ జి. రాజారాం విడుదలచేస్తున్న దృశ్యం

బోదకాలుకు శస్త్ర చికిత్స

విజయనగరంలో ప్రయోగం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం మే 7— ఈ పట్టణంలో బోదకాలు వ్యాధి ఎక్కువమందికి వస్తు వుంటుంది. ఈ వ్యాధి నివారణకు ఔషధం లేదని, కాని హెచ్చుకాకుండా వుండడానికి "ఫోలీ పిడ్డ" "పైలారియ" అనే ఔషధాలు ఇంజెక్షన్లుగా ఇవ్వవచ్చునని డాక్టర్లు అభిప్రాయపడుతూ వుంటారు.

అయితే మూడవ తేదీన ఇక్కడి మహారాజ ప్రభుత్వ ఆసుపత్రిలో మూసరింపెండెంటు డాక్టరు పైలారియా నిర్వహణం చేయుట వల్లకి చెందిన శ్రీ కదగల సత్యనారాయణ

(మిగతా 4 వ కాలంలో)

వర్ణి గ్రామంలో ఎరువుల విడుదల

నిజామాబాద్, మే 7— రాష్ట్ర చేనేత సహకార మిల్లుల శాఖ మంత్రి శ్రీ రాజారామ్ మొన్న నిజామాబాద్ జిల్లా వర్ణి గ్రామంలో మద్రాసు ఫెర్టిలైజర్సు వారి రసాయనిక ఎరువు ఎన్.పి.కె. కాంప్లెక్స్ 17:17:17 ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు ఆ సంఘానికి చెందిన ఆర్థిక వ్యవహారాల శాఖ అధిపతి శ్రీ ఆర్. శ్రీనివాసమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ టి. వి. రత్నాకర రావు స్వాగతం పలికారు.

సభలో శాసనసభ్యులు శ్రీ ఎం. శ్రీనివాసరావు మద్రాసు షా వాల్లెస్ కంపెనీ ప్రణాళికా శాఖాధికారి శ్రీ ఎ. డ్యు. కట్టు, జనరల్ సేల్స్ మేనేజరు శ్రీ టి. వి. రాధాకృష్ణన్, రాష్ట్ర కోపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ హేమాద్రి. ఎం. ఎస్. ఎల్, ఫీల్డ్ కోర్డినేటర్ శ్రీ శ్రీనివాసన్ సభలో ఉన్నారు. ఎం. ఎస్. ఎల్. ఎరువుల ప్రాధాన్యతను వివరించారు.

ఎం. ఎస్. ఎల్. ఫీల్డ్ ఆఫీసరు శ్రీ జి. కృష్ణయ్య కృతజ్ఞతాభివందనంతో సభ జయప్రదంగా ముగిసినది.

కాకినాడ బీచ్ రోడ్డుకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, మే 7— దుర్భిక్ష నివారణ పథకాల క్రింద రూ. 1 83,000 ల ఖర్చుతో కాకినాడలో నిర్మించిన మునిసిపల్ బీచ్ రోడ్డును శ్రీమతి లక్ష్మీ మాలకొండయ్య గత నెల 30 న ప్రారంభోత్సవం చేశారు.

బీచిరోడ్ ప్రారంభోత్సవం సందర్భంలో జరిగిన సభకు కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ పుటా వెంకటరమణమూర్తి అధ్యక్షత వహిస్తూ, కాకినాడ పౌరులు చిరకాలంగా కోరుకొంటున్న బీచిరోడ్డు నిర్మాణానికి కలెక్టర్ తోడ్పాటుతో పూర్తి అయినట్లు పేర్కొనారు. ఆయనకు పౌరుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టరు శ్రీ మాలకొండయ్య కాకినాడ పట్టణం అభివృద్ధికి చేసిన కృషిని ప్రస్తావించి, ఆయన దేవాదాయ శాఖ శ్రీ రమణమూర్తి వ్రసంగించారు. 75 వేల రూపాయల ఖర్చుతో ఒక ప్రైవేటు సభకాన్నికూడా కలెక్టరు మంజూరుచేసినట్టు చైర్మన్ శ్రీ వెంకట రమణమూర్తి తెలియచేస్తూ, ఈ పథకంవల్ల రేచర్లపాలెం, పర్వారాయపురం ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సభలో కలెక్టర్ శ్రీ మాలకొండయ్య మాట్లాడుతూ, మరొక బీచిరోడ్డుకు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు త్వరలో ప్రారంభోత్సవం చేస్తారన్నారు.

బీచిరోడ్డును అందమైన ప్రాంతంగా రూపొందించడానికి ఆ పరిసరాలలో ఒక క్యాంటీనును అతిథిగృహాన్ని నిర్మించడం అవసరమని ఆయన అన్నారు. ఈ రెండు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు అయ్యేటట్టు చూడాలని శ్రీ మాలకొండయ్య స్థానిక పౌరులకు సూచించారు. మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ జ్యోతుల అప్పారావు కూడా మాట్లాడారు.

తొలుత మునిసిపల్ కమిషనర్ శ్రీ శ్రీనివాసరావు సభికులకు స్వాగతం చెప్పారు. ప్రముఖుల ఉపన్యాసాల అనంతరం ఆయన వందన సమర్పణ చేశారు.

కలెక్టరుకు వీడ్కోలు

తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య హైదరాబాదుకు బదిలీఅయి వెళ్లుతున్న సందర్భంలో ఆయనకు కాకినాడ కవులు రచయితలు ఘనంగా వీడ్కోలు యిచ్చారు.

ఈ సందర్భంలో స్థానిక ఏ. ఆర్ గవర్నమెంటు హైస్కూలులో గత నెల 29న జరిగిన అభినందన. సభకు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ జి. రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు.

సభ అనంతరం కొనసాగిన కవిసమ్మేళనంలో శ్రీయుతులు ఎల్. మాలకొండయ్య, అడివల్లి రామమోహనరావు, జ్ఞానానందకవి, పి. సీతారామరాజు, జె ఎం. గిరిధ్గాని వి. కె. రామారావు, ఎస్. ఎ. పద్మనాభశాస్త్రి, సోమంచి సూర్యనారాయణశర్మ, ప్రభృతులు, శ్రీమతి కొండవరి కోటేశ్వరమ్మ తదితరు ప్రముఖులు పాల్గొన్నారు.

స్థానిక సూర్య కళామందిర్‌లో గత నెల 29 న వీడ్కోలు సభలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. మాలకొండయ్యకు 50 స్థానిక నాటక, సాంస్కృతిక, వాణిజ్య, విద్యా వినియోగ సంస్థలు, యువజన సంస్థలు ఫేలిస్ ఫాన్సు తరపున ఘన సన్మానం జరిగింది.

సభకు వాణిజ్య పన్నుల శాఖాధికారి శ్రీ మనవాళస్వామి అధ్యక్షత వహిస్తూ జిల్లా కలెక్టరు శ్రీ మాలకొండయ్య ప్రతిభా విశేషాలను, ఆయన వ్యక్తిగతంగాను, అధికార హోదాలోను ప్రజలకు చేసిన సేవలకు వివరించి ఆయనకు అభినందనలు తెలిపారు.

సభలో శ్రీయుతులు డి. సుందర శివరావు, (రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్), పి. హెచ్. ఎ. బి. శర (ఆంధ్ర పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్), బియ్యం మిల్లుల యజమానుల సంఘ కార్యదర్శి శ్రీ తర్మ మాట్లాడారు.

తొలుత శ్రీ ప్రకాశరావు వందన సమర్పణ చేశారు.

షాలిమార్ పెయింట్స్ వర్తకుల సభ

1902 వ సంవత్సరంలో భారతదేశంలో ఏర్పాటైన షాలిమార్ పెయింట్స్ సంస్థ తయారుచేసే పెయింట్లను విక్రయించే వర్తకుల రెండవ మహాసభ గత నెల 30 న ఇక్కడ జరిగింది. మొదటి మహాసభ 1971 లో కాకినాడలో జరిగింది.

ఒరిస్సా, రాయలసీమ సర్కార్, ఆంధ్ర ప్రాంతాలకు చెందిన 200 మంది పెయింట్ల వర్తకులు హాజరయ్యారు. మెసర్స్ ఎస్.ఎం. బ్రదర్స్ సంస్థవారి ఆధ్వర్యాన ఈ సభ జరిగింది. ఈ సంస్థవారి 1927 వ సంవత్సరంనుంచి షాలిమార్ పెయింట్స్ సంస్థకు ఏజెంట్లుగా వున్నారు.

సభకు ఎస్ ఎస్ బ్రదర్స్ సంస్థ పెద్దబాబాదాడు శ్రీ వెంకట్రావు అధ్యక్షత వహించగా షాలిమార్ పెయింట్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి ఎం. మ్యాక్సీ సభ ప్రారంభించారు. సభలో సంస్థ సేల్స్ మేనేజరు శ్రీ ఎ. వర్గీస్ మద్రాస్ శివజీ మేనేజరు శ్రీ జి వంతి ప్రసంగించారు

మహాసభ సందర్భంగా షాలిమార్ పెయింట్స్ వర్తకులకోసం 10 లక్కీ డ్రాలు నిర్వహించారు.

పెయింట్ల వ్యాపారాభివృద్ధికి కృషిచేసిన వర్తకులను సత్కరించారు.

రాయలసీమ, తెలంగాణాల మైనర్ ఇరిగేషన్ పథకాలు

ప్రాధాన్యమివ్వనున్నట్టు రాష్ట్రమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, మే, 7— చిన్నతరహా నీటి వనరులకు సంబంధించిన అనేక పథకాలను, ప్రణాళికలను అమలుపరచే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు ప్రాధాన్యత నిస్తుందని రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ కె. గోపాలనాయుడు ఇటీవల ఇక్కడ అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ప్రయోజనాలు చేకూర్చి వ్యవసాయ రైతుల టూములను పాడుకాకుండా తీసుకురావలసి వున్న అవసరం దృష్ట్యా ఆ ప్రాంతాలకు ముందు ప్రాధాన్యం ఇవ్వవలసి వుంటుందని, అని మొదలు పెట్టిన ఒకటి, రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని ఆయన అన్నారు.

అయితే రాష్ట్రంలో మీడియం, మేజర్ ఇరిగేషన్ పథకాల అవసరం లేదని, తాము అనడం లేదని, చిన్నతరహా నీటి వనరులతో పోల్చినప్పుడు అని సంజ్ఞా తక్కువేనని ఆయన అన్నారు, చిన్ననీటివనరుల పథకాల వల్ల గ్రామీణ ప్రాంతాలలో నీటి పారుదల సౌకర్యాలు లభించడమే కాకుండా, మేజర్, మీడియం పథకాలు సాంకేతిక కారణాల వల్ల అమలు జరుపలేని ప్రదేశాలలో అని ముడుగునీటి సౌకర్యానికి కూడా పనిచేస్తాయని ఆయన అన్నారు.

రాయలసీమలో నీటిపారుదల సౌకర్యాలను గురించి మంత్రి ప్రస్తావిస్తూ, మేజర్ ఇరిగేషన్ పథకాలకు కావలసిన సాగుబడి కి అక్కడ లేదని అన్నారు. ఆ ప్రాంతంలో రెండులేక మూడు మీడియం ఇరిగేషన్ పథకాలుగాని, ఎక్కువ సంఖ్యలో మైనర్ ఇరిగేషన్ పథకాలుగాని చాలునని అన్నారు.

అటువంటప్పుడు రాయలసీమలోని వివిధ ప్రాంతాలలో ప్రాధాన్యత ప్రాతిపదికపై మైనర్ ఇరిగేషన్ పథకాలు అమలు జరుపవలసిందని ఆయన అన్నారు. తక్కువ ఖర్చుతో ప్రజల అవసరాలు తీర్చేలా వుండాలని అన్నారు.

కడపజిల్లాలో మైనర్ ఇరిగేషన్ పథకాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం 1971-72 సంవత్సరంలో 19 లక్షల కేటాయించిందని, దానిలో 10 31 000 ల రూపాయలు ఇప్పటికే ఖర్చుచేయడం జరిగిందని మంత్రి తెలియజేశారు.

రాష్ట్రంలో ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ పథకాలకు అవసరమయ్యే కేటాయింపులను తమ మంత్రిత్వశాఖ రూపొందిస్తున్నదని, రైతులను జిల్లా అధికారులకు అందజేస్తామని ఆయన వివరించారు. అయితే ఈ పర్యటన కేంద్ర ప్లానింగ్ కమిషన్ మైనర్ ఇరిగేషన్ పనులపై విధించే పరిమితిని ప్రకటించిన అనంతరం తీసుకొన్నట్టు ఆయన చెప్పారు.

విస్తృతపథకం, గ్రామీణ వనుల పథకం కింద భారత ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన నిధులను పూర్తిగా ఉపయోగించినట్లు శ్రీ గోపాలనాయుడు చెప్పారు. వాటి పరితంగానే గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

కడప జిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి మంత్రికి విజ్ఞప్తి పత్రం సమర్పిస్తూ సిద్ధవటం తాలూకాలోని నందివల్లి ఇరిగేషన్ ప్రాజెక్టు ఉద్దిమడుగు చెరువు నిర్మాణం ప్రభుత్వం చేపట్టాలని కోరారు. దానివల్ల 16 గ్రామాల ప్రజలకు నీటి పారుదల సౌకర్యాలు కలుగుతాయని ఆయన వివరించారు.

దాని నిర్మాణానికి 23 లక్షల రూపాయల వ్యయంతో పథకాలను అధికారులు రూపొందించారని. అయితే అమలులో విలంబన జరుగుతున్నదని అన్నారు.

పథకాల ప్రతిపాదనలను పరిశీలించి సాధ్యమైనంత వరకు అమలు కృషిచేయగలనని మంత్రి హామీ ఇచ్చారు.

కర్నూలు సాహితీ సదస్సు వార్షికోత్సవం

కర్నూలు, మే 6— ఇక్కడి సాహితీ సదస్సు వార్షికోత్సవం మొన్న జిల్లా పరిషత్తు హాలులో జరిగినది. శ్రీ ఎన్. శంకరయ్య "సాహిత్య ప్రబోధము" గ్రంథాన్ని ఆవిష్కరించారు. డాక్టరు కృష్ణమూర్తి గ్రంథాన్ని సమీక్షించారు. డాక్టరు శ్రీపాద గోపాలకృష్ణమూర్తి తెలుగు కవిత్వం-కావ్యత్వసిద్ధి విషయం గురించి ఉపన్యసించారు. శ్రీ సి. వి. సుబ్బన్న అష్టావధానం చేశారు.

గండ్లకొత్తూరు గ్రామంలో అగ్నిప్రమాదం

చిత్తూరు, మే 7— చిత్తూరు సమితికి చెందిన గండ్లకొత్తూరు గ్రామంలో 350 రూపాయలు ఖరీదుచేసే జాజాకుల ఇల్లు ఇటీవల ఒక అగ్నిప్రమాదంలో పూర్తిగా తగులబడిపోయింది. ఈ ప్రమాదంలో ధాన్యం, వస్త్రాలు అన్నీ బూడిదపాలయ్యాయి. స్థానిక ప్రజలు మంటలను ఆర్పడంలో కృషి చేశారు.

[6 వ కాలం తరువాయి]

(55)కు ఎడమ బోదకాలుకు ఆపరేషన్ చేశారు.

ఈ రోగికి ఎడమకాలు మునుకుమందు క్రింది పాదంవరకు 25 అంగుళాల పైభాగంలో బోదపెరిగివది, ఈ వ్యాధితో రోగి 12 సంవత్సరాల నుంచి బాధపడుతున్నాడు. అతనికి తరచు జ్వరం వస్తుండేది. నడవడం చాలా కష్టంగా వుండేది.

డాక్టరు కళ్యాణం స్టాఫ్‌నర్సు శ్రీ కొండవల్లి ప్రభాకరరావు సహాయంతో ఈ బోదకాలుకు ఆపరేషన్ చేసి, అల్లికగల మోకండలను కోసివేసి తొడప్రక్క కొంచెం చర్మంతీసి అక్కడ కుట్టారు. రోగి కాలు మూసి కట్టుకట్టారు.

రోగి హాయిగా నిద్రాంతి తీసుకుంటున్నాడు. కాలు తేలికగా వున్నదని.

శ్రీకాకుళం జిల్లాలో ప్రతి గ్రామానికి మంచినీటి వసతి

రెండేళ్ళలో కల్పనకు ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) శ్రీకాకుళం, మే 7—

వచ్చే రెండు సంవత్సరాలలో ప్రతిగ్రామానికి మంచినీటి సౌకర్యం ఏర్పడే విధంగా చూడగలనని ముఖ్యమంత్రి ఇటీవల శ్రీకాకుళం జిల్లాలోని బారువంక, మాణిక్యపురం, కావిటి, రాజపురం, ఉద్దానం, సోంపేట తాలూకాలలో జరిగిన బహిరంగ సభలలో ప్రసంగిస్తూ హామీ ఇచ్చారు.

ఈ జిల్లాలో 1800 గ్రామాలలో మంచి నీటి వసతులు లేవని, ప్రస్తుతం 300 గ్రామాలలో పనులు సాగుతున్నాయని ఆయన తెలియజేశారు. ఉద్దానం, గోస మరిగెడ్డ ఎత్తకం చేపట్టగలమన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

ఉద్దానం ప్రాంతంలో సహజవనరులు ఎక్కువగా వున్నప్పటికీ ప్రజలు పేదవారిగా కనిపిస్తున్నారని, దీనికి కారణాలు పరిశీలించి వారి అభివృద్ధికి అవసరమైన పరిష్కార మార్గాలను చేపట్టగలమని అన్నారు.

గోస మరిగెడ్డ బహుళ ఇరిగేషన్ పథకాలను వెంటనే చేపట్టాలని, కొబ్బరి పరిశ్రమను నెలకొల్పాలని ఉద్దానంలో సామంతకులాన్ని పెద్దూలు జాతుల అభివృద్ధి చర్చించాలని శాసనసభ్యులు శ్రీ రంగదాసు, బారువంక గ్రామసర్పంచ్ శ్రీ కాపేశర్మ, ఇతర సర్పంచులు ముఖ్యమంత్రిని కోరారు.

ముఖ్యమంత్రి 16 గ్రామాలకు నీటి సౌకర్యాన్ని కలుగజేసే మంచినీటి పథకానికి బారువంకలో శంకుస్థాపన చేశారు

ముఖ్యమంత్రి వెంట హోం శాఖ మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు, కలెక్టరు శ్రీ పుదుశోత్తమ నాయుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజగోపాలరావు శాసనసభ్యులు శ్రీ ఎం. తులసీదాసు పర్యటించారు.

ముఖ్యమంత్రి బృందం ఇటీవల అగ్ని ప్రమాదంలో ఆహుతైన మందస గ్రామంలోని ఇండ్లను పరిశీలించారు ఇచ్ఛాపురంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, మంచి భవిష్యత్ గల రెండు జిల్లాలో శ్రీకాకుళం ఒకటని. అక్కడి వనరులన్నింటిని ఉపయోగించి ప్రజల ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చాలని అన్నారు.

ఆదిలాబాద్ జిల్లా రెండవదని, దానిని కూడా అభివృద్ధి చేయవలసిన అవసరం వుందని ఆయన అన్నారు.

ఇచ్ఛాపురంలో కాలేజిని నెలకొల్పాలన్న విజ్ఞప్తిని ఆయన ప్రస్తావిస్తూ, కొత్తగా కళాశాలలు ఏర్పాటు చేయగూడదని ప్రభుత్వం లోగడ నిర్ణయించిందని, అయినప్పటికీ ప్రజలు లక్ష రూపాయలు విరాళం వసూలు చేసి, 20 ఎకరాల స్థలాన్ని సేకరించితే ప్రభుత్వంకూడా అర్థం కళాశాలను స్థాపించడానికి ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు.

ఎక్కువమంది ప్రజలకు ఉపయోగపడే పథకాలకు ముందు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

పథకం శ్రీ కృష్ణమూర్తి నాయుడు అధ్యక్షత వహించారు.

కాకినాడలో మంత్రి దేవానందరావుకు సన్మానం

కాకినాడ, మే 7— ఆర్థిక, సామాజిక రాజకీయ, ఆధ్యాత్మిక రంగాలలో విశేషకృషిని హరిజన క్రైస్తవులకు ఇతోధికంగా ప్రభుత్వం సాయంచేసేటట్లు చూడవలసినదిగా స్థానక క్రైస్తవ బృందం వారు మొన్న ఇక్కడి రాష్ట్ర మంత్రి డాక్టరు దేవానంద రావును కోరుతూ సన్మానపత్రాన్ని సమర్పించారు.

వర్ణణంలోని క్రైస్తవుల తరపున ప్రముఖ కవి శ్రీ జ్ఞానానందకవి మంత్రికి స్వాగతంపలికి సన్మానపత్రాన్ని అందజేశారు.

మంత్రి డాక్టరు దేవానందరావు హరిజన క్రైస్తవులకు ప్రభుత్వం కావిస్తున్న కృషిని వివరిస్తూ, ప్రభుత్వం ఇంకా సానుభూతితో పరిశీలించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సర్వశ్రీ పులవర్తి ఇశ్రాయేలు, పెనుమెత్స ఎలినేజరు, మందపల్లి వెంకటపరశోను ప్రభృతులు మంత్రిని కలుసుకొన్నారు.

రాజమండ్రిలో నటికి సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, మే 7— ఇటీవల అలహాబాద్‌లో జరిగిన వివిధ రాష్ట్రాలకు చెందిన అంతర్జాతీయ నాటక, నాటిక పోటీలలో నటి కళలో హైదరాబాద్ సమాజంవారితో "కథ" నాటికలో కథనాయిక పాత్రకు అభినయించి ఉత్తమ నటి బహుమానం పొందిన రాజమండ్రికి చెందిన కుమారి వై. పద్మలతను ఇటీవల ఇక్కడి నవభారత గుడుకులం శ్రీ కోగంటి విశ్వేశ్వరరావు కళామందిరంలో సన్మానసమారంభం సన్మానించారు.

శ్రీ కొండవల్లి భాస్కరరావు స్వాగతం పలికారు. నవభారత గుడుకులం వ్యవస్థాపకులు శ్రీ తిన్నేడు బుల్లెయ్య సభకు అధ్యక్షత వహించారు.

సన్మాన సంఘం తరపున కుమారి బుల్లి అనందరాజ్యలక్ష్మి కుమారి పద్మలతను మాతృ సంస్థతో సన్మానించారు. శ్రీ వెళ్ళంటి రామన్న తాత సన్మాన పత్రాన్ని సమర్పించారు.

శ్రీ ఎం. బి. బి. ఎస్, ఆర్. కర్మ, శ్రీమతి కొంతాడివి కుమారి పద్మలత అభినందించారు. శ్రీ పి. బి. వీరాదాస్యులు వందన సమర్పణ చేశారు

కుమారి బుల్లి అనందరాజ్యలక్ష్మి వీణ కచ్చేరి జరిగినది.

ఖమ్మం జిల్లా పరిషత్తు స్థాయీసంఘాలు

ఖమ్మం, మే 7— ఖమ్మం జిల్లా పరిషత్ స్థాయీ సంఘాలకు ఈ కింది వారు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంలో గత నెల 29 న జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆర్ భువనసుందరరెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశానికి ఖమ్మం కలెక్టర్ శ్రీ ఆర్. వారపాటి కూడా హాజరయ్యారు.

మొదటి స్థాయీసంఘం: శ్రీ జలగం వెంగళరావు (రాష్ట్ర పరిశ్రమల మంత్రి) శ్రీమతి డి. వెంకటరమణమ్మ (ఎం ఎల్.ఎ మధిర)

రెండవ, మూడవ, నాల్గవ స్థాయీ సంఘాలు: శ్రీయుతులు మట్టా రామచంద్రయ్య (ఎం.ఎల్ ఎ.భద్రాచలం), వంగా సుబ్బారావు (ఎం.ఎల్.ఎ ఇల్లెందు)ను హెచ్ కాశయ్య (ఎం.ఎల్.ఎ. పాల్వంచ)

అయిదవ స్థాయీసంఘం, శ్రీమతి డి. వెంకటరమణమ్మ (ఎం.ఎల్.ఎ మధిర) శ్రీ కె. కాంతయ్య (ఎం.ఎల్.ఎ పాలేరు) శ్రీ కె రామయ్య(ఎం.ఎల్.ఎ బూర్గంపాడు)

ఆరవ స్థాయీ సంఘం: శ్రీ ఎ హెచ్ కాశయ్య, శ్రీ మహ్మద్ రజబ్ అలీ (పాల్వంచ, ఖమ్మం శాసనసభ్యులు) శ్రీ వి. రామయ్య (తిరుమలాయపాలెం సమితి అధ్యక్షుడు)

ఎడవ స్థాయీసంఘం శ్రీయుతులు కె. కాంతయ్య, వంగా సుబ్బారావు (శాసనసభ్యులు)

ఎనిమిదవ స్థాయీ సంఘం మట్టా రామచంద్రయ్య, కె. రామయ్య (శాసనసభ్యులు).

వెంట్రప్రగడ గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

కృష్ణాజిల్లా వెంట్రప్రగడ గ్రామ పంచాయతీకి ఈ దిగువ పద్దులు పన్నయిచేయుటకు ది 10-5-72 వ తేదీ రాత్రం 4 గంటల వరకు వెంట్రప్రగడ గ్రామ పంచాయతీ కార్యనిర్వాహక అధికారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని సీలు టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పద్దు పేరు	చెల్లింపవలసినడిపాజిటు
		రు.
1.	6'×6' సైజు చేపల రాకు	20-00
2.	6'×3' సైజు ఇనుప బీరువా	30-00
3.	అప్రూవ్‌డ్ కంపెనీవారి ఆర్ సి.సి దస్తు బిన్నులు	100-00
4.	పంచాయతి ఎరియాలో రోడ్లు ఊడ్చు చెత్తను కంపోను స్థలమునకు చేర్చుటకు ఎద్దులేక దున్నపోతు బండి సమకూర్చేసే తొలుత	50-00

(సం) జె.కె. సాగర్
కార్యనిర్వాహక అధికారి.

దక్షిణ మధ్య రైల్వే టెండరు నోటీసు

నెం. DEN (D) II. KZJ 9-1972.

దిగువ తెలియపర్చబడిన పనులవద్ద విడివిడిగా ప్రతి పేపరువద్ద క్వార్టర్లు నిర్మించుటకు యూ టి మరియు వర్సంపేట పద్ధతిపై సీలువేసిన టెండర్లు 21-5-1972 తేది గం. 15-00 ల వరకు దిగువ సంతకముదారునికే కోరబడుచున్నవి.

కాజీపేట-బల్హార్షా సెక్షనుపై హనమకొండ-కొలనూర్ (డబ్లింగ్స్)

వ.నెం.	పైపన యొక్క పేరు	క్వార్టర్ల సంఖ్య పైపు	పైపుల	సుమారు విలువ	ఎర్నెస్టుమనీ & సెక్యూరిటీడిపాజిట్
				రు.	రు.
1.	హనమకొండ రోడ్	9	2	60,000/-	1 500/-
2.	కొమిరిశెట్ట	9	2	60 000/-	1,500/-
3.	బిసుగిర్ వరేడ్	4	...	20,000/-	500/-
4.	పొంకలపల్లి	18	2	1.04 000/-	2.600/-
5.	కొలనూర్	19	2	1,08,000/-	2,700/-

టెండరు డాక్యుమెంటు పోస్టుద్వారా తెప్పించుకోగోరువారు ప్రతిసెట్టుకు రు. 12/-లు, స్వయంగా పొందదలచినవారు రు. 10/-లు (ఈ సొమ్ము వాపసు చేయబడదు) డివిజనల్ సేఫ్టీ మేనేజర్, సికిం

రాష్ట్రంలో అటవీ ఉత్పత్తుల జాతీయకరణ

మధ్యప్రదేశ్ మార్గాన్ని అనుసరించాలని ప్రభుత్వానికి శ్రీ వి. చంద్రమౌళి సూచన

విశాఖపట్నం, మే 7—

మధ్యప్రదేశ్‌లో మాదిరిగా, ఆంధ్రప్రదేశ్‌లో వున్న యావత్తు చిన్నతరహా అటవీ ఉత్పత్తులను జాతీయం చేయాలని, గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేస్తున్న శ్రీ వి. చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు.

హెచ్చు ధరలకు కొనుగోలు చేయడం ద్వారా, దగాపాయం చేయడంద్వారా, దళారీదోపిడీనుంచి గిరిజనులను తప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సహకార సంస్థను ఏర్పాటు చేసింది. కడచిన రెండు సంవత్సరాలకాలంలో గిరిజన సహకారసంస్థ గిరిజనులనుంచి చేసినకొనుగోలులు 18 నుంచి 40 లక్షలవరకు, గిరిజనులకు కావలసిన నిత్యావసర వస్తువుల అమ్మకాలు 60 లక్షలనుంచి 125 లక్షలంమేరకు పెరిగాయి.

తమిళనాడులో మాదిరిగా, గిరిజన సహకార సంస్థ ఆదాయాన్ని అన్ని రకాల వస్తువుల సేకరణ నుంచి మిన హాయించాలని శ్రీ చంద్రమౌళి సూచించారు.

అడవుల కిరాయి క్రింద 50 లక్షలు, తదితర వస్తువుల క్రింద 50 లక్షలు గిరిజన సహకార సంస్థ చెల్లించిందని శ్రీ చంద్రమౌళి చెప్పారు.

"అంటే గిరిజనులనుంచి ప్రభుత్వం కోటి రూపాయలు తీసుకున్నదన్నమాట" అని శ్రీ చంద్రమౌళి అన్నారు.

విజయవాడలో కెనెడీ జయంతి సందర్భంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు

డి. ఎం. కె. విజయానికి ఇందిర ఆశీర్వాదమే కారణం

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ హెచ్చరిక

దేశ సమైక్యాన్ని వ్యతిరేకించేవారు ద్రోహులని శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

కొయంబత్తూర్, మే 7—

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆశీర్వాదంతోనే ఎన్నికలలో గెలుపొందామనే విషయం తమిళనాడులో అధికారంలో వున్న పార్టీ విస్మరించరాదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న పేర్కొన్నారు.

కాంగ్రెసు కార్యకర్తలు కష్టపడి పని చేసి, కాంగ్రెసు సందేశాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్ళితే, దరిద్ర గతినే మార్చగల రసదిండం తన కెట్టి సందేహం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ అన్నారు.

అరియకుప్పం ఉప ఎన్నిక ఇందుకు ఉదాహరణ అని శ్రీ చవాన్ అన్నారు.

అయితే జిల్లాల కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు మహాసభకు శ్రీ చవాన్ ప్రారంభోత్సవం చేశారు.

మొత్తం దేశం పురోగమిస్తున్నప్పుడు తమిళనాడు మిన్నకుండ లేదని ఆయన అన్నారు. దురదృష్టవశాత్తు "ఇక్కడ కొందరు" అయిన జరుగుతున్నదానిని చూడడానికి నిరాకరిస్తు కళ్ళుమూసుకొన్నారని శ్రీ చవాన్ అన్నారు.

గ్రామీణ పట్టణ ఆస్తుల పరిమితి విధింపుకు తీవ్ర చర్యలు గైకొంటున్నామని అన్నారు. ఈ చర్యలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించామని అన్నారు.

లోగడ నమలపరిహారాన్ని వ్యయస్థానాలు నిర్ణయిస్తే ఇప్పుడు ప్రజా ప్రతినిధులు నిర్ణయిస్తారని అన్నారు.

పాకిస్తాన్ యుద్ధం, శరణార్థుల సమస్యలను పరిష్కరించినందుకు ప్రపంచం అభినందనను పొందినట్లు తెలిపారు.

శ్రీ చవాన్ ముస్లిముల సభలో ప్రసంగిస్తూ దేశ సమైక్యతను పరిరక్షించాలని కోరారు.

భారతదేశంలో పూర్తి మత స్వేచ్ఛ వుందని అన్నారు. మైనారిటీలకు రాజ్యాంగంలో తగిన రక్షణలున్నాయని అన్నారు.

భారతీయ ఆర్థిక వ్యవస్థ చక్కని ప్రాతిపదికపై వుందని అన్నారు. సమ్మెలు కూడా అభివృద్ధికి అవసరమని సమ్మెల ద్వారా వచ్చిన సొమ్మును అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని అన్నారు.

మిలు యజమానులు, పారిశ్రామికవేత్తల సభలో శ్రీ చవాన్ మాట్లాడారు. దేశంలో వస్తున్న సాంఘిక మార్పులను గమనించాలని కోరారు.

ఈ మార్పులను చూస్తూ వూరుకోరాదని, మార్పులలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

ఆర్థిక, పారిశ్రామిక ప్రగతితోపాటు పేద ప్రజల సముద్ధరణకు కృషిచేయాలని అన్నారు.

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలకు అభివృద్ధి రిబేటు ఇవ్వవచ్చునని అంతేగాని అభివృద్ధి రిబేటును ఇతరత్రా కొనసాగించవలసిన అవసరం లేదని ఆర్థిక మంత్రి అన్నారు.

పౌర సన్మానం

పౌరులకు ముఖ్యపాత్రలో కనిపిస్తే జీవిత అవసరాలను సమకూర్చాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ ఇక్కడ పౌరసన్మానానికి సమాధానం చెబుతూ అన్నారు.

సురవారి ప్రాజెక్టును గురించి కేంద్ర నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ కె. ఎల్. రావు దూస్తున్నారని అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగం

కేంద్ర ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కాంగ్రెసు కార్యకర్తలసభలో మాట్లాడుతూ డి. ఎం. కె. అయినులు ప్రసంగాలు చర్యలు, వారి వ్రాతలు, వారు విలంగా దేశ సమైక్యత కోసం వున్నారా లేదా అనే సందేహం కలిగిస్తున్నాయని అన్నారు.

దేశ సమైక్యత కోసం లేనివారు "దేశద్రోహులు" అన్నారు.

దేశ సమైక్యతను పరిరక్షించడానికి బలమైన కేంద్ర ప్రభుత్వం వుండాలని అన్నారు.

దేశ సమైక్యత కోసం వున్న వారు కేంద్రాన్ని సమర్థించాలని అన్నారు.

Printed and Published by
K. L. N. Prasad at Andhra Printers Ltd, Vijayawada-10
Editor:
Narla Venkateswara Rao

పబ్లిక్ రంగంలో ఉక్కు పరిశ్రమ నిర్వహణ తీరు

లోకసభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మే 7—పబ్లిక్ రంగంలో ఉక్కు పరిశ్రమ నిర్వహణపై మొన్న లోకసభలో సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

కేంద్ర ఉక్కు గనులశాఖ బడ్జెట్‌పై మొన్న తిరిగి లోకసభలో చర్చ జరిగింది.

ఉక్కు ఉత్పత్తి వ్యయం పెరుగుదల, ఉక్కు ఫ్యాక్టరీల నష్టం మున్నగు సమస్యలను సభ్యులు ప్రస్తావించారు.

బొగ్గు రవాణాకు హెచ్చు ప్రాధ్యాన్యతను తీసుకొనాలని శ్రీ దామోదరపాండే అన్నారు.

పబ్లిక్ రంగం పరిశ్రమలలో అవసరానికి మించి సిబ్బంది వున్నదని శ్రీ జి. విశ్వనాథన్ అన్నారు.

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టుబడి 90 కోట్లు అదనంగా పెరిగిందని అంటున్నారని, ఈ విషయం పార్లమెంటుకు తెలియజేయాలని అన్నారు.

ప్రపంచ మార్కెట్‌లో ఉక్కు ధరతో పోల్చితే భారతదేశంలో ఉత్పత్తిఅయే ఉక్కు ధర హెచ్చుగా వుందని శ్రీ ప్రబోధ్‌చంద్ర అన్నారు.

ఉక్కు పరిశ్రమ నిర్వహణను పునర్వ్యవస్థీకరించాలని అన్నారు.

"విక్రం సరాభాయ్ మృతి సహజమైనదే"

న్యూఢిల్లీ, మే 7— అణుశక్తి కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ విక్రం సరాభాయ్ మృతి సహజమైన కారణాలవల్ల సంభవించిందని కేరళ ప్రభుత్వం జరిపిన దర్యాప్తులో తేలినట్లు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మొన్న లోకసభలో శ్రీయుతులు హరికిషోరి సింగ్, దీరేందర్ సింగ్‌లకు ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

నందిగామలో అగ్నిప్రమాదం

50 ఇండు బూడిదపాలు

భద్రాచలం, మే 7—ఇక్కడికి 30 మైళ్ళ దూరంలో నందిగామ గ్రామంలో నిన్న రాత్రి సంభవించిన ఘోర అగ్నిప్రమాదం వల్ల 500 మంది నిరాశ్రయులయ్యారు. ఈ ప్రమాదంలో ఒక వృద్ధురాలికి బలమైన గాయాలు తగిలాయి.

50 గృహాలు బూడిదపాలయ్యాయి. సమస్త లక్షరూపాయలవరకు వుంటుందని అంచనా. ఆహార పదార్థాలను వెంటనే ప్రమాద స్థలికి తరలించారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటన

తమిళనాడులో మధ్యంతరం ఎన్నికలు వస్తే, డి. ఎం. కె. ఓడిపోవడం తథ్యమని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ అన్నారు.

శ్రీ సేథీ ఇటీవల తమిళనాడు సందర్శించి తిరిగివచ్చిన తరువాత భోపాల్‌లో పత్రికల వారితో మాట్లాడుతూ, డి. ఎం. కె. పార్టీ క్రుంగిపోయినట్లున్నదని అన్నారు.

డి. ఎం. కె లో క్రమశిక్షణ లేదని, కేంద్ర స్థాయి నాయకులపై శ్రీ కరుణానిధికి అజమాయిషీ లేదని అన్నారు.

ఆకాశవాణి

మంగళవారం, మే 9

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6.55 ప్రబోధగీతాలు 7.04 కార్యక్రమ విశేషాలు 7.15 లయవిన్యాసం 7.30 వాద్యబృందం 7.45 సంగీత శిక్షణ 8.20 పుదుక్కోటై ఆర్. రామనాథన్: వయోలిన్ మా॥ 11.45 చిత్రతరంగిణి 12.05 జిదేగులాం అలీఖాన్ 1.00 సంగీతపంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 గర్భవతులు తీసుకోవ సిన జాగ్రత్తలు డాక్టరు ప్రసంగం 2.10 చిత్రతరంగిణి సా॥ 6.15 పురాణ కాలక్షేపం—కొలనువాడ వెంకటరాజు 6.25 వ్యవసాయదారులకు 6.30 కల్పలత 6.55 కబుర్లు 7.45 గోపాలకృష్ణ గోఖలె—రూపకం రచన: కొండముది శ్రీరామచంద్ర మూర్తి బృందగానం 8.25 ఉదేశ్ పార్టీ మెంటు 9.15 ఎస్. వినాకపాణి

హైదరాబాద్—ఎ (405.4మీ)

ఉ॥ 6.45 వాద్యసంగీతం 6.55 పాడి. పంట 7.04 కార్యక్రమ వివరణ 7.15 టి. ఎస్, రంగనాయకి 7.45 పంకీర్తనం మా॥ 12.05 చిత్రసీమ 12.20 హిందీపాఠం 1.10 వాద్యగోష్ఠి సా॥ 5.30 టి. ఎస్. రంగనాయకి 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.00 అనగ అనగ—కథాకథిక 7.45 లలిత సంగీతం: ఎ. కస్తూరి సుబ్రహ్మణ్యం 8.00 చిత్తగించవలెను. 8.15 చిత్రసీమ 8.39 లయ విన్యాసం 8.45 విజయాడితె కథాగానం నాటిక రచన: పి. వి. రామచంద్రమూర్తి 9.15 ఎస్. వినాకపాణి

హైదరాబాద్—బి (217.4 మీ)

ఉ॥ 6.40 ఈశ్వర అల్లా తేరే నామ్, 7.05 లలిత సంగీతం: 7.30 నేటి కార్యక్రమము, 7.45 రేడియో కళాకారు 8.10 హిందూస్థానీ సంగీతం, 8.25 చిత్రసీమ, 9.00 ఎ. ఎస్. చోటేకర్ వయొలిన్, 2.00 వాద్యసంగీత్ 2.20 ఫిల్మిగాన్, 2.30 శ్రీలకు సా॥ 5.45 చిత్రసీమ, 6.10 రంగులతెర 7.02 నేటి కార్యక్రమము, 7.05 కర్ణాటక సంగీతం, 7.50 క్రీడారంగ సమీక్ష 8.05 టాగూర్‌కు అంజలి: రామమూర్తి "రేణు" 8.25 హిందూస్థానీ సంగీతం 9.30 నైరంగ్,

మద్రాస్—ఎ (211.3 మీటర్లు)

ఉ॥ 7.00 తమిళమనం: ఇళైపాడల్‌గళ్ 7.25 మెల్లిసై: టి.ఎ. మోతీనాథ్. 7.45 ఎస్. ప్రేమ, ఎస్. జయ. 9.04 చిత్రగానం. మా॥ 12.00 ప్రత్యేక కార్యక్రమాలు. 12.30 మానిలకెయిదిగళ్, 12.50 మెల్లిసై: కల్పకం రామన్, 1.30 చిత్రగానం, 2.10 వాద్యగోష్ఠి, సా॥ 5.04 వి. పి. వద్యవీణ, 6.20 మానిలకెయిదిగళ్, 6.55 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.04 రాగం, తానం, పల్లవి, 8.35 వాద్యసంగీతం, 9.15 మెల్లిసై పి. లీల, 9.30 నాటిక, 10.30 హిందూస్థానీ సంగీతం గజానవరావు జోషి: వయోలిన్.

మద్రాస్—బి (127.4మీ.)

ఉ॥ 6.55 మంగళ ధ్వని, 7.04 విరామ సంగీతం, 7.45 ఇళైక్కోలం: ఆర్. వైద్యనాథన్. మా॥ 12.40 వాద్య సంగీతం. 1.00 కార్యక్రమ వివరణ, 1.04 పాశ్చాత్య సంగీతం, సా॥ 6.30 నాటక రచన: సద్యాంధ్ర నాటకాల ప్రసంగం—డా॥ పి. వి. రామన్నార్, 7.04 కార్యక్రమ వివరణ, 7.15 ఇలయ భారతం. 8.25 ఇతర ప్రాంత సంగీతం 9.15 స్పాట్‌లైట్, 10.00 పాశ్చాత్య సంగీతం.

వినండి
జెమినీ వారి రేడియో ప్రోగ్రాం
"మంచి రోజులు వచ్చాయి"
ఆకాశవాణి వివిధ భారతిలో
ఈ రోజు
రాత్రి గం. 9-30 లకు
నిర్వహణ:
అక్కినేని నాగేశ్వరరావు



18వ అఖిల భారత చేనేత వారోత్సవాలు
చేనేత వస్త్ర ప్రదర్శనము
విజయవాడ, గాంధీనగరం, జింఖానా క్లబ్ ఆవరణలో
8-5-72 సోమవారము కార్యక్రమం
రాత్రి గం. 7-00 నుండి 11-00 వరకు
1. జమూరి గడ్డం వేంకటేశ్వరమ్మ B. Sc., & సిసర్సు విజయవాడ వారిచే "భరతనాట్యం"
2. మంజూశ్రీ కళాకేంద్ర విజయవాడ వారి "చైర్మన్" నాటకం.

సిండికేట్ బ్యాంక్
ప్రకటన
కొత్త స్మార్ట్ స్కేల్ ఇండస్ట్రీస్ ఎడా సర్వీసు యూనిట్లు ప్రారంభం చేయవారు లేదా ప్రస్తుతం వున్న ఇండస్ట్రీస్ అభివృద్ధివరిచుట/ ఆధునీకరించి చేయువారు నెల్లూరు జిల్లా పారిశ్రామికులు (మా బ్రాంచీలకు అందుబాటులో కలవారు) మా నెల్లూరు బ్రాంచి వద్ద మాస్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డిపాజిట్ అకౌంట్లను 9-5-1972 మరియు 11-5-1972 తేదీల మధ్య కలుసుకోవలసిందిగాను, వారి పరిశ్రమ యొక్క పూర్తి వివరములతో సైనాప్సిస్ కొరకు వారి దరఖాస్తులు దాఖలు చేయవలసిందిగాను కోరడమైనది. ఈ ప్రయోజన కార్యక్రమము అక్కడనే జరుగును. నెల్లూరులో 15-5-1972 తేదీన, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పరిశ్రమల మంత్రి శ్రీ కె వెంగళరావుగారిచే ప్రారంభోత్సవము చేయబడు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ సెమినార్‌కు హాజరుకావలసిందిగా కూడా పారిశ్రామికులను కోరడమైనది.
మేనేజర్, 29-4-1972. కె. కె. పాయ్, జనరల్ మేనేజర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనుల శాఖ, మురుగునీటి పథకము విభాగము, సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము, స్పెషల్ డ్రైనేజి సర్కిల్, చీరాల, ఒంగోలు జిల్లా.

టెండరు నోటీసు

నెం. 1/72-73/472 M

ఈ దిగువపనులకు Lumpsum పారములో పీడ్డు టెండర్లు 1, 2, 3 తరగతుల రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి పేరొందిన పారముల నుండి దిగువ సంతకము దాటులచే ది 23.5.72 సా॥ 3.30 గం॥ల వరకు తీసికొని అదేరోజు సా॥ 4 గం॥లకు తెరువబడును.

వ నెం.	పని పేరు	డిపాజిట్ చేయవలసిన దిరావత్తు సొమ్ము	పూర్తిచేయవలసిన కాలము	అమ్మకపు పన్నులతో సహా టెండరు పెడ్యూలు ఖరీదు వాపసుచేయబడి
		రు.		రు.పై.
1.	గుంటూరు జిల్లా రేపల్లెతాలూకాలోని భట్టిప్రోలు మెయిన్ డ్రైనుకు 8.00 కి.మీ. నుండి 16.6 కి.మీ. (మై 6/0 నుండి 10/3 వరకు అభివృద్ధి పరచుట	4,100/-	4 మాసములు	15-45
2.	"డిటో" 16.6 కి.మీ. నుండి 20.8 కి.మీ. (మై 10/3 నుండి 13/0) వరకు అభివృద్ధి పరచుట	7,900/-	9 మాసములు	15-45
3.	"డిటో" 20.8 కి.మీ. నుండి 24.60 కి.మీ. (మై 13/0 నుండి 15/3) వరకు అభివృద్ధి పరచుట	8,400/-	6 మాసములు	15.45
4.	"డిటో" 24.6 కి.మీ. నుండి 36.00 కి.మీ. (మై 15/3 నుండి 22/4) వరకు అభివృద్ధి పరచుట	10,350/-	9 మాసములు	15.45
5.	"డిటో" 36.00 కి.మీ. నుండి 47.00 కి.మీ (మై 22/4 నుండి 29/3) వరకు అభివృద్ధి పరచుట	4750/-	4 మాసములు	15.45
6.	గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకాలోని భట్టిప్రోలు డ్రైయిన్, లెఫ్ట్ బ్రాంచిను 0.00 కి.మీ. నుండి 4.60 కి.మీ. (మై 0/0 నుండి 2/7) వరకు అభివృద్ధి పరచుట	2150/-	2 మాసములు	15.45
7.	గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకాలోని సూరేపల్లి డ్రైనును 0.00 కి.మీ. నుండి 9.60 కి.మీ. (మై 0/0 నుండి 6/0) వరకు అభివృద్ధి పరచుట	7,300/-	6 మాసములు	15.45
8.	గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకాలోని పిల్లవాగు డ్రైనును 0.00 కి.మీ. నుండి 5.7 కి.మీ. (మై 0/0 నుండి 3/4+330) వరకు అభివృద్ధి పరచుట	3,800/-	4 మాసములు	15.45
9.	గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకాలోని గుండేరు డ్రైనును 0.0 కి.మీ. నుండి 16.20 కి.మీ. (మై 0/0 నుండి 10/1) వరకు అభివృద్ధి పరచుట	5,500/-	6 మాసములు	15.45
10.	గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకాలోని పాలరేమినొర్ డ్రైనును 0.00 కి.మీ. నుండి 11.20 కి.మీ. (మై 0/0 నుండి 7/0) వరకు అభివృద్ధి పరచుట	8,700/-	6 మాసములు	15.45
11.	గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకాలోని తెనాలి డ్రైనును 20.4 కి.మీ. నుండి 25.0 కి.మీ. (మై 12/6 నుండి 15/5) వరకు అభివృద్ధి పరచుట	5,600/-	6 మాసములు	15.45

1. టెండరు డాక్యుమెంట్లు కొరకు దరఖాస్తులు ఈ కార్యాలయమునకు ది. 20-5-72 వరకు చేరవచ్చును, నదరు తేది తర్వాత చేరు దరఖాస్తులను పరిశీలించుట జరుగదు.
2. టెండరు డాక్యుమెంట్లు సూపరింటెండింగ్ ఇంజనీరు చీరాల వారి కార్యాలయమునందు ది 18-5-72 తేదీ నుండి పని చేయు దినములలో ఉదయం 10-30 గంటలనుండి సాయంత్రం 5-00 గంటలవరకు యివ్వబడును.
3. టెండరు షెడ్యూలు ఖరీదు దిగువ హెడ్ క్రింద పబ్లిక్ వర్క్స్ బిల్లులో చెల్లించి పదరు చెలానాను టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొను దరఖాస్తుకు జతపరచవలెను.
"Public works iii other remittances Cost of tender schedules to the Credet of E/E. P.W.D Drainage Division Repalle."
టెండరు షెడ్యూలు ఖరీదు ఎటి వరినిత్తులోను వాపసుచేయబడదు. టెండరు షెడ్యూలు స్వయముగాగాని వారి అధికారము పొందిన ఏజెంట్ల ద్వారాగాని పొందవచ్చును.
4. ఎట్టి కారణములు తెలియపర్చకుండా ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లనయినను, ఏ దశనందైనను నిరాకరించుటకు స్పెషల్ డ్రైనేజి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరువారికి సంపూర్ణ అధికారము గలదు.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
స్పెషల్ డ్రైనేజి సర్కిల్ - చీరాల.
22-4-1972

విశాఖపట్టణం పోర్టుట్రస్టు టెండరు నోటీసు

"పోర్టు వర్క్‌షాపులో లోకోపీర్ లేత్ షెడ్ నిర్మాణం" డాక్టరీగాను అనుభవము గల కంట్రాక్టర్ల నుండి నిర్ణీత పారములలో సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి. ఎస్టిమేటు విలువ రు. 32,337/-. టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారిచే 12-5-1972 తేదీ మధ్యాహ్నం 3.00 గంటలవరకు తీసికొనబడును. తిరిగి అదేరోజు మధ్యాహ్నం గం 3.05లకు అన్నటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును.

2 టెండరు పారములు మరియు స్పెసిఫికేషన్లు పొందుటకుగాను టెండరు పారముల పెట్టు ఒకటికి రు. 10/- (పదిరూపాయలు) మాత్రము సైనాప్సిస్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు (రెవిన్యూ అర్నింగ్ వెర్టన) వారికి నగదుగా చెల్లించవలయును. సైనాప్సిస్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ నుండి పొందిన నగదు రశీదు. టెండరు పారములకు వస్తువులను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారికి పెట్టుకొనే దరఖాస్తులు జతపరచవలయును. దరఖాస్తులో (i) హెచ్చు ఏ పనికొరకు డిపాజిట్ చేయనున్నదో ఆపనియొక్క పేరు (ii) టెండరు పెట్టదలచుకొన్న టెండరుదారుని పేరు మరియు (iii) అతని అడ్రసు వివరణ తెలియపరచవలయును.

3 టెండరు పారముల ఖరీదు మనీ ఆర్డరు ద్వారా చెల్లించదలచుకొన్నచో టెండరు పారములు ఏ పని కొరకు కోరుచున్నారో ఆ పని పేరు మనీఆర్డరు కూపనులో వివరముగా వ్రాయవలయును. పరిపూర్ణ వివరములు యివ్వకున్నచో టెండరు పారములు యిచ్చుటకు వీలు పడనిచో పోర్టు ట్రస్టు ఎలాంటి బాధ్యత వహించదు.

4. టెండరు పెట్టదలచుకున్న టెండరుదారులు వారు గత మూడు సంవత్సరాలలో రు. 83,000/-ల విలువకు తక్కువకాని అదే స్వభావము కలిగిన పనులు చేసినట్లుగా ఆధారము దాఖలు చేయవలయును, టెండరు పారము కొరకు పెట్టుకొనే దరఖాస్తుతోపాటు ఈ సమాచారం వంపవలయును, అట్లు పంపకున్నచో టెండరు పేపర్లు యివ్వబడవు. చెల్లించిన సొమ్ము వాపసు చేయబడదు.

5 పైచాటికి పంపించుటకుండనే ఏ కారణము చూపకుండనే ఎవరికైనా టెండరు పేపర్లు యివ్వ నిరాకరించు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రిజర్వు చేసుకొని వున్నారు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

ఇండియా నుంచి ఆహార ధాన్యాల ఎగుమతి

వచ్చే జులై నుంచి పెద్దఎత్తున ప్రారంభం గలదట

బెంగళూరు, మే 7— ఆహార వాణిజ్య సంస్థ వచ్చే జులై నుంచి అగ్నేయ ఆసియా దేశాలకు పెద్దఎత్తున ఎగుమతులు ప్రారంభించగలదని మొన్న ఇక్కడ చెయిర్మన్ సర్దార్ ఇక్బాల్ సింగ్ ప్రకటించారు.

ఇక్కడ పుడ్ కార్పొరేషన్ పేర్స్ సెంటర్ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ, ఆహారంలో స్వయంసమృద్ధి పొందిన భారతదేశం ఈ నెలాఖరులోగా బంగ్లాదేశ్‌కు దాదాపు 7.5 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఎగుమతి చేయడానికి అంగీకరించినట్లు తెలియజేశారు. ఇందులో ఒక లక్ష టన్నుల్లో కూడా వున్నట్లు ఆయన చెప్పారు.

దరల స్థిరీకరణకు చర్యగా మొత్తం దేశంలో మొట్టమొదటగా 30 ఆహార నిల్వకేంద్రాలను ప్రారంభించడానికి కార్పొరేషన్ నిశ్చయించినట్లు శ్రీ సింగ్ తెలియజేశారు.

కార్పొరేషన్ నిడుదు 70 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను నిల్వచేయగా, ఈ సంవత్సరం కొత్త పంట నుంచి సుమారు 65 లక్షల టన్నుల వరకు సేకరించడం సాధ్యపడగలదని భావిస్తున్నట్లు శ్రీ సింగ్ చెప్పారు

"పెద్దమునిగల్ గ్రామ ప్రజలకు భూమి ఇవ్వాలి"

గ్రామ సర్పంచ్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 7 — దేవరకొండ తాలూకాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద ముంపుగిరోయిన పెద్దమునిగల్ గ్రామ ప్రజలందరికి వెంటనే ఉపయోగపడే భూములు ఇవ్వాలని గ్రామ సర్పంచ్ శ్రీ కె. వి. గుప్తా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రెండు సంవత్సరాల క్రితం ఈ గ్రామం ముంపుగిరోయినప్పుడు ప్రజలకు పునరావాస శిబిరం ఏర్పాటుచేశారు. ఇందులో కొందరికి ప్రభుత్వం ఇచ్చిన భూములు పూర్తిగా నిరుపయోగమైనవి. మరి కొందరికి భూముల పంపకం ఇంకా జరగలేదు.

అందువల్ల, ఆ గ్రామ ప్రజలను అడుకొనుటకు మంచి భూములు, గృహ వసతి కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

లక్షదీవులతో నారవస్తువులకు, నియ్యాలకి వస్తు వినిమయపద్ధతి అధికార పూర్వకంగా అమలులో వున్నట్టు మద్రాసు వార్త.

స్వర్ణ గ్రామ పంచాయతీ
టెండరు నోటీసు

Roc No 29/72. D5-5-1972.

ఇంగోలు జిల్లా, చీరాల తాలూకా స్వర్ణ గ్రామ పంచాయతీకి కావలసిన వస్తువులు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు ది 16.5.72 వ తేదీ సాయంకాలము 3 గంటల వరకు స్వర్ణ గ్రామ పంచాయతి కార్యనిర్వహణాధికారి గారిచే గాని వారి అధికారము పొందినవారిచేగాని తీసుకోబడును. అదేరోజు సాయంత్రము 3.30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. వివరములు పంచాయితి ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరము	టెండరు డిపాజిట్
1.	72-73 సంవత్సరానికు పేపరీ సామానులు—	రు 25-00
2.	72-73 లైటింగు సామానులు (విద్యుద్దీపములకు)	రు 25-00
3.	బాటరు స్కీములకు కావలసిన సామానులు	రు 50-00

(సం) ఏ అనంతకృష్ణశర్మ
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
గ్రామ పంచాయతీ, స్వర్ణ